Regd No. N. 45 / M 3513

వెల ఒక అణా

గ్రీసు సమీపములో ఇటలీ యుద్ధనౌకల సంచారము

గోలకొండపత్రిక

రుమేనియా హంగరీ సంభాషణలు భగ్నమగుట

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైదరాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ శ్రావణ బ॥౧౧ (౨౩-౧౧-౧౩౪౯ఫ.) గురువారము సంచిక ౩౪

జర్మనీ ప్రధాననగరముపై బ్రిటనుదాడి

ఇంగ్లీషు ఛానల్పై తుపాకుల ద్వంద్వయుద్ధము

బ్రిటను-జర్మనీల పోరాటపు విశేషాలు

ఆగస్టు ౨౨వ తేది డోవర్ ప్రాంతీయ శత్రువులు ఒకేసారి తుపాకిని ప్రేల్చినట్లు దానికి ప్రతిక్రియగా, బ్రిటిషువారు తమ పెద్ద తుపాకులతో ఫ్రెంచితీరము పైనవున్న బ్యాటరీలపై కాల్పులుసాగించిరి.

ఇదంతయుజరిగిన కొన్ని నిమిషాలకే బ్రిటిషు విమానదళంవారు ఒక జర్మనువిమానాన్ని ఇంగ్లీషుసముద్రములో కూల్చిరి.

ఫ్రెంచితీరంపైవున్న జర్మనుతుపాకులు ఉదయము ౯గంటలకు మూడు పెద్దకాల్పులను సాగించి డోవర్ ప్రాంతాన్ని దద్దరిల్లచేసెను.

డోవర్‌లో ఒకయిల్లు కూలిపోయినది ఒక స్త్రీ చనిపోయినది. ఒక పురుషుడు గాయపడెను.

జర్మనీగుండు ప్రేలి బ్రిటిషు భూభాగంపైన పడగానే, రక్షణ ప్రాంతాలకు పోవలసినదని హెచ్చరికలుచేసిరి తర్వాత కొన్నినిమిషాలకు తిరిగి జర్మనుతుపాకులు కాల్పులుసాగించినవి ఈశబ్దాలు సమసిపోకపూర్వమే బ్రిటిషువారి పెద్దతుపాకులు గుండ్లను ప్రేల్చినవి. ఇదితప్ప శక్తి-వంతమైనయు విమానాలదాడులవార్తలే

ఆగస్టు ౨౨

"ఈరోజు ఉదయమునుంచీ జర్మనువిమానదళాలు దక్షిణఇంగ్లండుపైనా, ఆగ్నేయ ఇంగ్లండుపైనా వరుసగా దాడులుసాగించినవి ఒక కెరటము వెనుక ఒకవిమాన పటాలముతర్వాత మరొకపటాలమువచ్చి దాడిజరిపినవి [illegible] ము తిరిగినతర్వాత కెంటుకు తూర్పుగావున్న విమానాశ్రయాలపైన తీక్షమైనదాడులు జరిగిన విస్తారముగా జరిగిన రెండుదాడులలో జర్మను బాంబర్లూను యుద్ధవిమానాలనుకూడ పాల్గొన్నవి. దాదాపు అదేను పరిసరాలలోవున్న విమానాశ్రయాలపైన దాడులు కొన్నివిమానాలు సాగించుచుండగా మరికొన్ని పోర్ట్‌స్‌మత్ పరిసరాలపైనా దాడిజరిపినవి ఉదయం ౧౧॥ గంటలకు ప్రారంభమైనదాడి రెండుగంటలపాటు జరిగినది. దీనిలో ౧౦౦ జర్మను విమానాలు పాల్గొన్నవి ఉదయం ౯ గంటలకుపూర్వమే రెండవదాడి ఆరంభమై [illegible]

జర్మను విమానాలు మధ్యాహ్నం ౫ గంటలు దాటగానే మరలదాడులు ప్రారంభించినవి.

శత్రువుచెందిన మూడువందల బాంబర్లు వారివెంట [illegible] విమానాలు ఈదాడిలో పాల్గొన్నవి

ఆగస్టు ౨౨వతేది ఉదయం ఈశాన్య ఇంగ్లీషుతీరంలోని ఒకపట్టణంపైన బాంబులు వేయబడినవి. కొన్నిఇళ్లు నష్టపడినవి కొన్ని శత్రువిమానాలు లండనుప్రాంతాన్ని సమీపించినవి కాని లండన్ పరిసరాలనుదాటి రాలేకపోయినవి. బ్రిటిషు యుద్ధవిమానాలు శత్రువిమానాలకు అడ్డుతగిలి కనీసము మూడింటినైనా పడగొట్టినవి.

వెస్సపట్టణంపైన రెండుబాంబులుపడ్డవి కార్మికజనం నివసించే నాల్గుశక్తి [illegible] కొన్ని భాగాలు ఇండ్లు కూలిపోయినవి కొన్నిప్రమాదాలు జరిగినవి చావులులేవు.

ఆగస్టు ౨౨వతేది మధ్యాహ్నం పోర్ట్స్‌మత్ పై శత్రువిమానాలు దాడిజరిపినవి బ్యారేజి [illegible] మనిజయప్రదంగా ఆవిమానాలు మాత్రమే రాగలిగినవి

ఒక సినిమాహాలుపైన బాంబుపడి [illegible] కుల గ్యాలరీ కూలిపోయినది.

ఆనాటిసాయంత్రము శత్రువిమానాలు లండను ప్రాంతాలపై దాడి చేసినవి. తూర్పుపరిసరాలలో [illegible] మాత్రమే కొన్ని బాంబులు పడినవి ఇదేసాయంత్రము మరల పోర్ట్స్‌మత్ పైన జరిగినవి, [illegible]

ఈరాత్రి ఇంగ్లండులోని అనేక ప్రాంతాలపైన బాంబులువేయబడినవి ఈ విమానాలన్నీ దాదాపు ఒంటరిగానే పనిచేసినవి. లండన్ ప్రాంతాలలోను, [illegible] ప్రాంతాలలోను బాంబులుపడినవి. విమాన ప్రతిఘాతకతుపాకులు చాలాపోట్లపని చేసినవి యుద్ధవిమానాలు శత్రువిమానాలను [illegible] ఒక శత్రుబాంబరును కూల్చివేసినట్లు [illegible] లండనులోని ఒక భాగంలో బాంబులుపడి మంటలురేగినవి వ్యాపార సంబంధమైన ఆస్తికి కొంతనష్టం కలిగింది, ఇతరప్రాంతాలలో ప్రజల [illegible]

౨౨వతేది రాత్రిపొద్దుపోయిన తర్వాత ఆగ్నేయ ఇంగ్లండుకుచెందిన రెండు గ్రామాలపైన ఒక జర్మను విమానము ౨౦౦ మంటల బాంబులకుపైగా జారవిడిచెను. ఈవిమానాన్ని బ్రిటిషు యుద్ధవిమానాలు వేటాడినవి

ఈబాంబులలో చాలాభాగం పైర్లుచక్కగా పెరుగుతున్న పొలాలలోనూ పంటపైరమీదనూ పడినవి బాంబులపై మట్టివేయబడెను.

ఉత్తర ఇంగ్లండులోవున్న [illegible] పైనా, మిడ్లాండ్సులోవున్న [illegible] పట్టణంపైనా అపాయకరమైన దాడులు జరిగినవి. నివాసభవనాలకు కొంతనష్టముకలిగినది కొన్ని ప్రమాదాలు సంభవించినవి

ఆగస్టు ౨౩ వాయవ్య ప్రాంతీయ ఇంగ్లండులోని నైరుతిప్రాంతంలో జర్మనుదాడి విమానాలు [illegible] మంటల బాంబుల వేసినవి కాని నష్టంమాత్రం స్వల్పమే

ఆగస్టు ౨౪వతేది మధ్యాహ్నము నైఋతి ఇంగ్లాండులో జరిగిన వియాయుద్ధంలో మూడు జర్మను యుద్ధవిమానాలు పడగొట్టబడినవి. మిగతవి సముద్రంలో కూలిపోయినవి.

డార్సెట్ తీరం ప్రాంతంలో ౨౪ తేదినాటి అపరాహ్నము జరిగిన ఘనమైన విమానయుద్ధములో రాకిపైగా జర్మనువిమానాలు పడగొట్టబడినవి.

"సుమారు ౧౫౦ శత్రువిమానాలు డార్సెట్ తీరాన్ని సమీపించినవి. వీటిలో ౧౭ నిశ్చయము గాపడగొట్టబడినవి. మరికొన్ని గట్టిదెబ్బలుతిన్నవి.

౨౪వతేదిరాత్రి వాల్లీ లండనుపైకి జర్మనువిమానాలువచ్చెను

ఒక జర్మను బాంబర్ విమానము పౌరనివాసము మంటలు పడవేసి, వాటివెంట తురుపులో బాంబులనువేసెను.

ఆగస్టు ౨౫

ఈరోజు ఉదయము ఒక జర్మను విమానము లండనుపైకివచ్చి బాంబులువేయగా ఇద్దరు పోలీసువారు చచ్చిరి. సిల్లీద్వీపులపై ౧౫, బాంబులు వేయబడినవి. సముద్రతీరంపై నున్న బోటుపై మరపీరంగులు [illegible] ఒకహోటలుకూడ ఇటీదెబ్బలతో నే పాడియ్యెను

ఈరోజు మధ్యాహ్నము జర్మను విమానాలు ఇంగ్లాండు ఆగ్నేయదిక్కుపైకి రాగా బ్రిటిషువిమానాలు వాటిని తరిమివేసెను. జర్మను విమానాలు బాంబులువేసి చాలానష్టము కలిగించెను.

ఆగస్టు ౨౬వ తేదిరాత్రి జర్మనువిమానాలు ఇంగ్లాండుకు ఇంతవరకు చేయనంత గొప్పదాడిని జరిపెను. ఈశాన్యమూలనుండి నైఋతిమూలవరకు ౧౦౦ జర్మను విమానాలు బాంబులు వేసినవి

ఉస్మానియావిద్యార్థుల అల్లరి

జామె ఉస్మానియా రైల్వేస్టేషనులో ధ్వంసకక్రియలు

ఊరేగింపులు, పోరాటాలు, విపరీతమైనకోరికలు

హైదరాబాదు (దక్కన్) మెహరు ౨౧ కొంతకాలమునుండి ఉస్మానియా కళాశాలావిద్యార్థులు కొందరు రైళ్ళలోపోవుచు అల్లరిచేయుచున్నారనియు వారివిషయమై అధికారులకు తెలుపబడెననియు మరి యిట్టివార్తలే పత్రికలలో ప్రకటింపబడెను ఈ సోమవారము గతవారములలో వీరిఅల్లరి దుష్పరిణామరూపముదాల్చెను,

దీనికి ప్రధానకారణమిట్లు చెప్పబడుచున్నది కొందరువిద్యార్థులు ఫలక్నుమాకును బొలారముకును నడిచే లోకల్ రైళ్లలో దినమున్నూ ఉస్మానియా కళాశాలకు ప్రయాణమైపోవువారు వారిలోకొందరు టిక్కెట్లులేకుండా ప్రయాణము చేయుచుండినందున ఆ అపరాధానికై రైల్వేనియమాలప్రకారము టిక్కెట్లుకొనియము చెల్లించవలెనని రైల్వేఅధికారులు కోరినారట. విద్యార్థులు ఇవ్వవలసినదిలేదని మొరాయించుకొని కూర్చున్నారట. అప్పుడు టిక్కెట్లులేని ఏడుమందివిద్యార్థులను అరెస్టుచేసినారు అరెస్టుకాబడిన విద్యార్థులు కాచీగూడాస్టేషనులో అపివేయబడినారు.

ఈసంగతి హాస్టలు విద్యార్థులకు తెలిసి లారీలలో కాచీగూడ స్టేషనుకు పైబడినారు. ఆదేసమయంలో ప్రోవైసు ఛాన్సలర్ కొందరు ప్రొఫెసర్లు రైల్వేఏజంటు స్లాటరుగారును కొందరు పోలీసు అధికారులున్ను అచ్చటికి వెళ్ళిరి.

ఇంతలోవిద్యార్థులుకొపలాయున్న పోలీసు పైబడినారట. పోలీసువారును ఎక్కువగావచ్చినారట, రాళ్లురువ్వడము దెబ్బలాటలుజరిగెనట డిపూటీసూపరింటెండెంటుగారికి దెబ్బలుతగిలెను.

ఇతరులకును అనగా స్లాటర్ గారికిని, కొందరు ప్రొఫెసర్లకును పోలీసుఅధికారులకును దెబ్బలుతగిలెనని తెలియవచ్చినది, మరునాడుఉదయం రైలులో కొంద విద్యార్థులు కాచీగూడ స్టేషనులోదిగి తిరిగి తగువులాట కొట్లాటపెంచుకున్నారు అచ్చటస్టేషను తలుపులు కిటికీలు పగులగొట్టినారు. కొందరిపోలీసులనుగూడ కొట్టినారు. ఆపైన రైలువారు [illegible] రైలులోపెక్కించి సాగనంపినారు వీరందరు హాస్టలుచేరి క్లాసులలో ఎవ్వరిని చేరనీయకుండా కర్రలుతీసుకొని ప్రోవైసు ఛాన్సలర్ గారి యింటికి వెళ్లిరి. అచ్చటవారికెత్సిఫైరమగు సమాధానము దొరకనందున తమవెంట న్యాయసలన్నిటినిలాగి [illegible] గాపడవేసి త్రోవలో రోడ్డుపైనున్నటువంటి కొమ్మలనువిరిచి తీసుకొని ఆ యాయుధాలతో అడ్డగీమీట్లు స్టేషనుపై దండెత్తసిరి అక్కడస్టేషనుప్రక్కన అ [illegible] టకెటను పుస్తకాలను చించివేసిరి అంతలోనే సికింద్రాబాదునుండి లోకల్ రైలు దానిపైగను బడిరి గార్డు మర్దనచేసినారు [illegible] కులు ఈ భీభత్సాన్నిచూచి భయపడి పరుగెత్తి వెళ్లిపోయిరి

ఇంతలో [illegible] రుస్లాటర్ గారును రైల్వే యితరాధికారులును గుహాపేగముతో వచ్చిచేరిరి రైల్వేఅధికారులు విద్యార్థులఅల్లరినిగురించి విద్యాపీఠాధికారులకు తెలిపారు. [illegible] సహాంగీలతో [illegible] తో ఊరేగి [illegible] చేయు సంకల్పించి బయలుదేరిరి. ఈ యుత్సవములో హిందూ [illegible] మందితప్ప యొక్కరునుచేరలేదని [illegible] మున్నారట

(౨వ పేజీచూడుడు)

తేది	జర్మనీ	బ్రిటను
ఆగస్టు ౨౨	౨౫	
ఆగస్టు ౨౪	౪౪	౧౭
ఆగస్టు ౨౫	౨౭	౧౫

ఇంతవరకు జర్మను బ్రిటిషువిమానాల నష్టపులెక్కలు బ్రిటిషువారిచే ఇట్లు తెల్పబడినవి

జర్మనీపై బ్రిటను దాడులు

ప్రపంచానికి బ్రిటిషువిమానాలు యథాప్రకారంగా జర్మనీపైన జర్మనుఆక్రమించినున్న దేశాలపైను దాడిచేయుచునే యున్నవి. [illegible]

ఆగస్టు [illegible] తేది బ్రిటిషు విమానాలు ఫ్రెంచి సముద్ర [illegible] శత్రుస్థానాలను [illegible] గుత్తు చూపినవి. అక్కడ [illegible] పెద్దతుపాకులపై దండెత్తసిరి [illegible]

[illegible] ఆగస్టు ౨౫వ తేది [illegible] బ్రిటిషువిమానాలు జర్మనీ ప్రధాననగరము [illegible] బాంబులువేసెను. [illegible] ౩౪ గంటల వరకు [illegible]

ఐర్లెండుపై విమానాలదాడి

ఆగస్టు ౨౬వ తేది జర్మను విమానాలు మధ్యాహ్నము ౨గంటలకు ౩గంటలకు మధ్య [illegible] కొన్నిప్రదేశములపై బాంబులువేసెను. దానిచే కలిగినష్టము [illegible] ని ఐర్లండు ప్రభుత్వము [illegible] జర్మను ప్రభుత్వమును కోరినారు

===

హన్మకొండ మురికి కాలువలు

(విలేఖరి)

హన్మకొండ సూబాకు కేంద్రస్థానము. ప్రథమమున ఇచ్చటరాజబాటపై సూబాదు రాళ్లతో కట్టబడిన మురికికాలువలు (మోరీలు) లుండెడివి కానియిటీవల ప్రతివీధిలో చిన్న మోరీలు కట్టినారు. ఈమోరీలస్థితి అత్యంత దుర్భరముగానున్నది. ప్రజాసామాన్యమెంత మొరపెట్టుకున్నను రెండుమూడురోజులకొకతూరియైన ఈమోరీలు శుభ్రముచేయబడవు. ప్రత్యేకవిషయమేమనగ యీమోరీల నిర్మాణానంతరము చాలమంది జనులు ఇండ్లలోనున్న పాయఖానాలను తీసివేసివారు ప్రాతఃకాలసాయంకాల మలమూత్రాలన్ని ఈ మోరీలలో నేజేసెదరు. గృహములలో పాయఖానాలున్నవారు మెహతర్ అవసరములేకుండ మహత్తరముగా నీరుబోసి మలము నుఱయుటను ప్రోయెదరు. ఇక మోరీలు మలముచే తాండవమాడుచుండును. ఈవిషయమై శ్రద్ధఅవసరము మొదట మోరీలు మలమూత్రవిసర్జనములకై లేవని, కట్టుదిట్టాలు కావించుటయు, అనంతరము మునిసయపై గ్రామవీధులలో దంకాకొట్టి తెలుపుట అవసరము.

ఊరేగింపు

ప్రతిశుక్రవారము మహమ్మదీయ ప్రత్యేకయువకవర్గముయొక్క ఊరేగింపు బ్యాండు వాద్యములతో జయజయధ్వానములతో బయలుదేరును వీరి యూనిఫారములు కూడ రంగురంగులతో బహుభంగుల చూచుటకు వినోదముగానుండును. ఈవర్గమున్న చ్ఛంద సేవాదళము.

మట్టెవాడ సినిమాలు

ఇంతకుముందు మట్టెవాడలో టూరింగ్ మరియు లాల్జీగారి సినిమాటాకీ థియేటర్లు నడుపబడుచుండెను. గొప్పగొప్ప పట్టములలోని థియేటరులలో ఆరణాలకంటె తక్కువటికెటు లేకుండుట అనుభవవిదితము. కాని సాపము, వీరి పుణ్యానఉత్తమ ఫిలుమురాజములను అణాకొక్కు లో ప్రజలుచూచువారు, మంచి ప్రబోధము జరుగుచుండెను. థియేటరులు, అందము గాలేనవి నవీననాగరికతా సాంప్రదాయ చిహ్నములందు అదృశ్యమగుటచే నేడు రేపు ఈథియేటరులు మూయబడినవి

కానీ చీటీలు

హన్మకొండలో దశదిశలందు కానీచీటీల సంతలుకలవు. బండికి సఫాయి చెంబుకులేకున్నను, ఉత్తబండి త్రోసుకుండ పోయినప్పటికి 3 అణాలపైసలు సంభావనఅర్పించుకోవలయును, చెంత్రగామాలనుండి సామానులు అవసరములకు బండ్లుకట్టుకొనిపోవుచుండ వచ్చును ఈ పన్ను చాలవిపరీతముగుచున్నది ప్రత్యేకమైన నలు లేని సవారీకచ్ఛడిములకుఈ కానిచీటీల ఆటకేల మదురు

ఆలయ భజనలు

ప్రత్యేకముగా ఉదయాకరుల అలయము రామస్వామి కోవెలలో ప్రతిశనివారము సక్రమముగా భజనలు జరుగుచుండును. అనాదినుండికొండరి అతీమానులక్ష్యకృయ స్థైర్యధైర్యములు ప్రశంసనీయము, శ్రావణమాసారంభమునుండి పద్మాక్షి ఆలయముకూడ భక్తులచే క్రిక్కిరిసియుండును వేయిస్తంభములగుడివంటిఆలయములో పూజమొదలయిన సర్కారు రాబడి ఎక్కువగును.

సికింద్రాబాదు [illegible] ప్రారంభోత్సవము

సికింద్రాబాదు [illegible]
మెహరయగ

[illegible] ప్రారంభోత్సవము జరిపిరి. ఉత్సవమునకు [illegible] రాజాబహదూర్ [illegible] రావుసాహెబు [illegible] వేంకటరామ్, రాజముకుందదాసు, మున్నగువారు ఉపన్యసించుట జరిగెను. [illegible] వేలప్పయ్య [illegible]

హరిజనులు

హరిజనోద్ధరణము [illegible] [illegible] రామదాసుని గుడి [illegible] హరిజనులచే [illegible] ప్రారంభింపబడి యుండెను [illegible] ప్రస్తుతము [illegible]

రాజరాజనరేంద్రాంధ్రగ్రంథాలయము

[illegible]

సీటీ రోడ్లు

[illegible] పంపుల [illegible] చేసికొనుటకు [illegible] అసహజముకాదు [illegible] ఇంటిపన్నులతో పాటు [illegible] పెట్టినారు యథావిధిగా పన్నులు వసూలుచేయుచున్నప్పుడు [illegible] కుండుట అన్యాయమనియు, [illegible] యెంత [illegible] రణయాత్మము.

నైజాముప్రజలకు హెచ్చరిక

నైజామునకును, బ్రిటిషువకును వీ.పి. పద్ధతిలేకపోవుటచే మా అనుభూతమందులను, యితరమందులను గ్రంథములను తెప్పించుకొనుటకు యిబ్బందిపడుచూ అనేకమంది కోరుటచే యీక్రిందివారిని నైజాములో మాస్టాకిస్టుగా యేర్పాటుచేసితిమి కావున నైజాముప్రజలకు యీవిషయము తెలియపర్చడమయినది,

స్టాకిస్టులు:—మధిర డాక్టరు రామగోవిందం.
,, ఖమ్మంమెట్టు:-బొమ్మిడి రామకృష్ణయ్య సన్సు.
,, వరంగల్లు:-రివ్వాలింగయ్యగారు, లేక కుమారా ప్రింటింగ్ వర్క్సు.
,, శికింద్రాబాదు:-మూల్‌చంద్ అండ్‌కో, స్టేషన్‌రోడ్.
,, హైదరాబాదు:-కింగ్ అండ్‌కో.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బాల్యవివాహానికి యువకుల ప్రాతికూల్యము

(విలేఖరి)

భువనగిరి, మొహరు ౭

ఇక్కడ ౧౫వ తేది ఆదివారమునాడు ముస్నూరువారి వీధి నల్లపోచమ్మ గుడిలో వారు బ్రాహ్మణులచే పూజలు సల్పుటకై వైజాతివారు తగుప్రయత్నములు చేయుచుండిరి కాని స్థానిక వాలంటీయరు వైజాతిముఖ్యుల సమావేశము జరిపి జంతుబలులు ఆపి, వారి చేత నైవేద్యములచే శాంతిపూజలు జరిపించినారు. ఇట్టి సత్కార్యమునకు శ్రద్ధవహించిన వెంకయ్య, బి. రామయ్య వి. పి. నగేంద్రయ్యగారు ను ముందు దేవిపూజ జరుపువారలకు ప్రోత్సహించిన వైజాతివారును అభినందనీయులు. దేవిపూజలు జరుపువారందరును దురాచారమైన జంతుబలులు మాని శాంతిపూజలు జరిపి ఐకమత్యమునకు పాత్రులయ్యెదరుగాక.

బాల్యవివాహ ప్రాతికూల్యము

స్థానిక శాస్త్రులవారి గృహమునకు హైదరాబాదు సనాతనసభ ప్రచారకులు వచ్చియుండిరి. శారదాబిల్లుఖండనపై ఉపన్యాససభ జరుగునని తెలిపెను. కారణమేమోగాని సభ జరుగలేదు. ఇదివరకు రెండునెలలక్రిందనే శాస్త్రులవారు అమ్మవారుజరుపువారలపై గ్రామములోనుండి సంతకములు చేయించుకొన్నారు. స్థానికయువకులు మాత్రము సంతకములు చేసినవారిని మరల యువకసంఘము శారదాబిల్లు ఆమోదమునకై సభ జరుపువారలపై సంతకములుచేసి హైదరాబాదు సంస్థానశాసనసభ కార్యదర్శిగారికి పంపబడుచున్నవి.

ఆదివారోపన్యాసమండలి, ద్వితీయవార్షికోత్సవము

(ఒకవిలేఖరి)

అహమ్మదునగరం, అగస్టు ౨౯

అహమద్‌నగరులో, హైదరాబాదు ఆదివారోపన్యాసమండలి ద్వితీయ వార్షికోత్సవము సుప్రసిద్ధవిమర్శకులు హైదరాబాదు వాస్తవ్యులు "వైద్యభూషణ" పం. రాజన్ జనార్దనంగారి అధ్యక్షతక్రింద చాల జయప్రదముగా జరిగినది.

శనివారం గతవేదికయందు ౪ గంటలకు అధ్యక్షులవారికి అహమద్‌నగర రైల్వేస్టేషనులో ఘనమగు స్వాగత మొసగబడినది. సాయంకాలము ౬ గంటలకు వక్తృత్వపోటీ జరిగినది. మరదిన ము సాయంకాలం ౫ గంటలకు "ఆదివారోపన్యాసమండలి వార్షికోత్సవము" శ్రీమార్కండేయ దేవాలయములో చాల ఉత్సాహపూరితముగ జరిగినది. సభకు గంగం ఐదువందల జనం వచ్చియుండిరి. స్వాగతాధ్యక్షులగు శ్రీ. దికొండ సాయన్నగారి స్వాగతములో సభ ఆరంభింపబడినది. కార్యదర్శి పల్లెకంటి అయ్యన్నగారు నివేదిక చదివి వినిపించెను. సభలో శ్రీ అమ్మలదొడ్డి పుమాస్టరు, శ్రీ వెంకట నరసయ్య పంతులు, శ్రీనారాయణరావు, గురువ ర్యకరం దికొండ గార్లు పన్యసించిరి. శ్రీ తోటపాముల అన్నయ్యగారు పఠోధ్యక్షులపై రచించిన రగడ బాలుడొక్కడు తమను వినిపించి సభికుల వాదనం పొందెను. తరువాత అధ్యక్షులవారి దివ్యోపన్యాసము జరిగెను. స్వాగతాధ్యక్షుల కృతజ్ఞతావందనములతో సభ ముగింపబడెను.

నిషేధము

హైదరాబాదు మొహరు ౨౦

ప్రభుత్వముచేత కొన్నాళ్లక్రిందట ప్రకటించిన సిక్కు నాయకుడు అనువారి "అకాలీతఖ్త్" (స్వేచ్ఛాగీతాలు) అనుపుస్తకము (కితాబు) రెండుభాగములు డిబ్బీ, అమృతసరు నుండి ప్రచురింపబడినవి హైదరాబాదు ప్రభుత్వమువారు నిషేధించినారు. అదేవిధముగా భాజాబులో మహమ్మదుడు లాహోరువారు ప్రకటించిన గీతాలు నిషేధించినారు.

శ్రీకృష్ణజయంతి

హైదరాబాదు మొహరు ౨౦

శ్రీకృష్ణమందిరంలో నిన్నటి దినమున శ్రీకృష్ణజయంతి జరిగెను. శ్రీ [illegible] గారు గ్రంథాలయము వారు యువకసంఘమువారు, యువజనసంఘమువారు, ఆర్యసమాజము సభ్యులు, పలువురు సభకు హాజరైనారు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్

స్థాపితము—డిసెంబరు 1911.

అధికారిక మూలధనము రు. 3,50,00,000 సంపాదించబడిన మూలధనము రు. 3,36,26,400

చెల్లించబడిన మూలధనము రు. 1,68,13,200 రిజర్వు, మొదలగునిధులు రు. 1,12,57,000

31—12—39 తేదీనాటి డిపాజిట్లు రు. 29,86,82,000

ప్రధాన కార్యాలయం—బొంబాయి

నిజాంరాష్ట్రములో బ్రాంచీలు — హైదరాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, నాందేడు, రాయచూరు, నిజామాబాదు, వరంగల్, గుల్బర్గా, కొప్పల్, ఖమ్మం మెట్టు.

డైరక్టరులు:-సర్ హెచ్. పి. మోడీ కెటి, కె. బి. ఇ. అధ్యక్షుడు.

దిరైట్ ఆనరబుల్ నవాబు సర్ అక్బర్ హైదరీ, కెటి. పి. సి

అర్దెషీర్ బోమన్‌జీ దుబాష్ గారు | హరిదాస్ మాధవదాసుగారు

దివాన్‌బహద్దూర్ డి. రోయేరి గారు | నవల్ దాను కంజిగారు

సర్ ఎ. ఆర్. దలాల్ గారు | మూర్ మహమ్మద్ యం. చినాయ్ గారు

రాఘుజీ డి. [illegible] గారు | సరసేమల్ పోద్దార్ గారు

లండన్ ఏజంట్లు:- బార్ క్లేస్ బ్యాంక్ లిమిటెడ్.

అన్నివిధముల బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును.

ప్రత్యేక విషయములు: హోంసేవింగ్సు ఖాతాలు, [illegible] ఖాతాలు, [illegible]. 5 మరియు 10 సంవత్సరముల [illegible].

హెచ్. సి. క్యాప్టెన్, మేనేజరు.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర శ్రావణ బ॥౧౧

గురువారము

ప్రభుత్వ ప్రకటనశాఖ

ఇంచు మించు ఒక మాసముక్రింద హైద్రాబాదు ప్రభుత్వ ప్రకటనశాఖయొక్క భావికార్య విధానమునుగూర్చి హైదరాబాదు బులెటిన్ పత్రికలో ఒకవార్త ప్రకటింపబడియుండెను. ఇకముందు ప్రకటనశాఖవారు తమ విధులలో క్రొత్త మార్పులను చేయుచున్నారనియు, ముఖ్యముగా సర్కారీ కచ్చేరీలలోని పనులను ప్రజలకు తెలుపువిషయములో ఏవి అవసరమైనవి ఎట్టి నివేదికలను సిద్ధముచేయవలెను అను విషయాలలో సలహాయిత్తురనియు తెలిపియుండిరి. ప్రకటన శాఖాధికారులు అప్పుడప్పుడు ప్రతికచ్చేరీకివెళ్ళి అధికారులతో కలసి వారి కియ్యవలసిన సలహాలనిచ్చి వత్తురని తెలిపినారు. ఇంతవరకు కచ్చేరీలను గురించి పత్రికలలో ఏవైనా మొరలు ప్రకటించిన ఆ మొరల ప్రతులను వాటికి సంబంధించిన అధికారులకు పంపుచుండిరట. కాని జవాబు పొందుటలో ఆలస్య మగుచుండెడిదని అట్టి ఆలస్యము కాకుండా యీ పరస్పర సంప్రతింపు వలన తొందరగా కార్యము నవరణ కాగలదని ఊహించవచ్చును.

మహమ్మద్ మొర్తజ డ్యూక్ సిక్రాల్‌గారి కాలములో వారి అధీనములో పుట్టమొదటిసారి యీ ప్రకటన శాఖ యేర్పడియుండెను. వారు తమ నూతనశాఖోద్దేశములను, కార్యములను విధులను వివరింతుమని తెలిపియుండిరి. కాని తెలుపకపోయిరి. వారు చనిపోయిరి. వారిస్థానములో నిజాం కాలేజి ప్రొఫెసరుగానగు ఖాదర్‌హుసేన్ గారు వచ్చిరి. వారును తెలుపకపోయిరి. వారి యనంతరము నవాబ్ అలియావర్‌జంగ్ బహద్దరుగారు నాజిముగావచ్చిరి. వారి కాలములోను ఏమియు వివరణకాలేదు. వారు అధికారిగా వచ్చినప్పుడు మేము మాసంపాదకీయములో ప్రకటన శాఖ యొక్క విధులను స్పష్టపరచుటకై కోరియుంటిమి. కాని దేశీయుల దురదృష్టవశమున అదికాలేదు. ఇప్పటి నాజింగారగు హబీబుర్రహిమాన్‌గారి కాలములో మన మిప్పుడీ క్రొత్తవార్తను వినుచున్నాము.

ఏదియెట్లున్నను మేమును ఒక సూచనను చేయుచున్నాము. మన శాసనసభలో ప్రశ్నాపద్ధతిలేదు. ముందు కాలములో అనగా రానున్న రాజ్యాంగములో దానికికావలసినంత అవకాశంలేదు అందుచేత ప్రభుత్వ ప్రకటనశాఖవారు పత్రికలలో నచ్చువార్తలను విచారించి అందకేయుటలో గట్టిగా ... చూపవలెను. వారిప్పుడానిని బాగుగా చేయుచున్నారు. పత్రికలందు కొన్ని సమయములలో అబద్ధపువార్తలు ప్రకటింపబడును. చేరా వార్తలకు రంగునిచ్చి రూపమనమార్చి ప్రకటింతురు. ఆజన్యాను వారికీలనే కలిసంగతి ... సలాకులమందును ఒకి ... తలగులమ్మునూనూటకై సిద్దముచేయుచును మయొక ... అమయ్యను అనువార్తను "ఆర్యసమాజము వారు రహస్యముగా బాంబులను సిద్ధము చేయుచుండగా బాంబుపగిలి ఒకనినిచంపెను." అని వర్ణించి పత్రికలకు పంపిరి. ఆవార్తను పెద్దపెద్దఅక్షరాలతో కొన్ని ఉర్దూపత్రికలుప్రకటించెను. తుదకు ప్రకటనశాఖవారు యథార్థమును ప్రకటింపవలసివచ్చెను. ఇట్టి సందర్భములలో ప్రకటనశాఖవారు మంచిమేలుచేయుచున్నారు. ఇంతమాత్రముతో చాలకొనక ప్రకటనశాఖవారు ప్రజలకు తెలియునట్లుగా తమవిధులను, తాము ప్రజలకు చేయుచున్న సహాయమును, స్పష్టపరచిన బాగుండును. కొన్ని వార్తలు పత్రికలలో ప్రకటించుటకు వీలు లేకుండా ఉన్నవి. కొందరధికారులు పెట్టుకస్టాలను మరిఅట్టి సంబంధివిషయాలను ప్రజలువ్రాయుచుందురు. విచారణప్రారంభించిన సాక్ష్యమిచ్చుటకు భయపడుదురు. అట్టిమొరలను ప్రకటనశాఖవారికి తెలుపుకొనినబాగుండును. వారు మొదలు "ఖుఫ్యా"శాఖద్వారా రహస్యవిచారణలను చేయించి వార్తలలో సత్యాసత్యములను కనుగొనవలెను. తర్వాత అందుకొంతయథార్థమున్నదని స్పష్టమైన బహిరంగముగా విచారింపచేయవచ్చును. ఇట్లు చేయుటచేత ప్రభుత్వమునకు మంచికీర్తి ప్రజలకు మంచిభక్తి సమకూరును.

ప్రజల కేవిషయమైనా తెలియుటకును అవసరముండిన నేరుగా ప్రకటన శాఖవారికి తెలుపుకొనిన వారావిషయాన్ని గురించిన సలహా ప్రజలకియ్యవచ్చును. ఇది ఏర్పాటైనచో చాలా సంగతులు ప్రకటనశాఖవారిచేతికి దొరకును. వ్యవసాయసంబంధములో రైతులకు ఎరువులు, రోగవిషయాలలో తెలుసుకొనవలెనను కుతూహల ముండును. ప్రకటన శాఖవారికి వ్రాసుకొనిన వారా వివరాలు తెప్పించి వారికి తెలుపవచ్చును. ఇదేవిధముగా రాష్ట్రసంబంధమగు విషయాలను తెలుసుకొన గోరువారికి ప్రకటనశాఖ వారు సహాయపడవచ్చును.

— —

దండూ వెంటయ్యగారు

సికింద్రాబాదువాస్తవ్యులును, ఆంధ్రులును, ధనికులున, ఉదారులును అయిన దండూ వెంటయ్యగారు సుమారు ౧౦వేల రూపాయిలను వ్యయముచేసి సికింద్రాబాదులో ... దాని ప్రవేశ ... గత ... నెలలో ... లో ... వార్తనవిని ఆనందించితిమి. కాని సికింద్రాబాదులో ... ... ఒక్కరు వెంటయ్యగారు లక్షాధికారులు ... ... తోడ్పడవలెను. వెంటయ్యగారు తమపేర ఒక పాఠశాలను, ఒకఆంధ్రబాలికల ఉన్నతపాఠశాలనో, ఆంధ్ర బాలురపాఠశాలనో స్థాపించియుండిన అది వచ్చయ్యప్ప కాలావలె కలకాలము నిత్యాభివృద్ధితో యుండి యుండెడిది కదా! కనుక మన ఆంధ్ర లక్షాధిపతులు, కోటీశ్వరులు, ముఖ్యముగా మహారాష్ట్ర, కర్ణాటకులకన్న వెనుకబడి ఉన్నవారలోనున్న ఆంధ్రుల విద్యయందు సమదాన ధర్మాలు కాలములలో ఒక చిన్న విద్యాసంస్థను స్థాపించుచుండవలెను.

భారతదేశరక్షణ నియమాల క్రింద చర్యలు

కాంగ్రెసు కార్యసంఘమువారి అభిప్రాయము

వర్ధాలో ఈఆగష్టు ౧౯వ తేది నుండి కాంగ్రెసు కార్యసంఘసమావేశము ౨౨వ తేది మధ్యాహ్నముదాకజరిగి సమాప్తికెంచెను. అందులో వైస్రాయిగారు యీఆగష్టు ౮వతేదినాడుగావించినప్రకటనలు, దానివివరణముగా బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో ఇండియాసెక్రెటరీఆఫ్‌స్టేట్ అమెరీగారు గావించిన ఉపన్యాసమును గూర్చి సభవారుగావించిన తీర్మానముయొక్క సంక్షేపము గతసంచికలో యివ్వబడియుండెను. అంతకంటె ఎక్కువ వివరముల నిచ్చుటకు వీలులేదు.

దేశంలో కాంగ్రెసువారల అరెస్టులు

కార్యసంఘమువారు గావించిన మరొక తీర్మానము దేశములో కాంగ్రెసుకు సంబంధించిన వారలను, ముఖ్యులనుకూడ అరెస్టుచేయుచుండుటనుగూర్చినది. కాంగ్రెసు బలము తగ్గించుటకై ప్రభుత్వమువారట్లు చేయుచున్నారని కార్యసంఘమువారు అభిప్రాయపడిరి. శాసనసభలలో ఆమోదిపబడని నియమాలక్రింద అరెస్టులుచేయుట నిరంకుశచర్య గామున్నదని సంఘమువారు తలచిరి. ఇపుడు బ్రిటిషుప్రభుత్వమువారు యుద్ధములో చిక్కుకొనియుండుటచే సత్యాగ్రహము ప్రారంభించుట మంచిదికాదనితలచి కాంగ్రెసువారు ఊరకున్నందుకు ప్రభుత్వమువారు అందులో సద్భావమునుగుర్తించక, అదికాంగ్రెసువారి బలహీనతయని దురభిప్రాయపడుచున్నట్లు కార్యవర్గమువారికి తోచినది. అందువల్ల ఇపుడు కాంగ్రెసు తనప్రతిష్ఠను నిలుపబెట్టుకొనుటకును, దేశీయుల గౌరవస్వాతంత్ర్యములను నిలుపబెట్టుటకను మరల సంఘర్షణమునుజరుపక తప్పనిదిగా ఏర్పడునట్లున్నదని తీర్మానములో వ్రాయబడినది. తుదకు రాత్రింబగళ్లు కష్టపడి పనిచేయుచు, తమహక్కులను సంపాదించుకొనగల శక్తిలేని కోట్లకొలదిమందికొరకు కాంగ్రెసు ముఖ్యకర్తవ్యమని విశదముచేయబడినది.

సైనికదుస్తుల నిషేధము

ఇటీవల గవర్నరుజనరలుగారు సైనికేతరులుగల సంస్థలు సైనికదుస్తులను ధరించి, సైనికులవలె డ్రిల్లుచేయుటను నిషేధించు ఒక ఆర్డినెన్సును (అవసరకాలపు ఆజ్ఞను) జారీచేసియున్నారు గదా! ఈఆర్డినెన్సుయొక్క నిజమగుఉద్దేశ్యము కార్యసంఘమువారికి తెలియుటలేదనియు, ఆర్డినెన్సులోని పదజాలమునకు అర్థము సందిగ్ధముగా ఉండుటచే, దానిని దుర్వినియోగపరచుటకు అవకాశముకలపడుచున్నదనియు, ఆఆర్డినెన్సు కాంగ్రెసువాలంటీరుల మామూలు చర్యలనే నిరోధించుటకుద్దేశించబడినట్లు తలచుట కవకాశమున్నదనియు కార్యసంఘమువారు ఇంకొక తీర్మానముచేసిరి. తమ రాజకీయాభిప్రాయాలను గాని, మతాభిప్రాయాలను గాని బలాత్కారముగ ఇతరులపై రుద్దుటకై, బలవంతముగా ఇతరులచే తమ ఇష్టము ... పక్షముల ... సైనికపద్ధతులనుకూడ అవలంబించు ఖాసగీసైన్యములను నిషేధించవచ్చునుగాని, కాంగ్రెసునిర్మాణ కార్యక్రమము సాధించుటకును, సభలలో శాంతిస్థాపించుటకును సాధించబడిన కాంగ్రెసు వాలంటీరుదళములు అహింసాప్రతిజ్ఞ గైకొనియుండుటవల్లను, వారిదుస్తులు మన్నసివా కేవలం వారు సైనికులో లేక పోలీసులోయని భ్రమచెందుటకు ఎంతమాత్రము వీలులేదుకావున, కాంగ్రెసువాలంటీర్లదుస్తులను నిషేధించుటకు వీలులేదని ఆర్డినెన్సు నుపయోగించదగదని తీర్మానములో సూచించబడెను. కాంగ్రెసువాలంటీర్లదళాలు తమకార్యక్రమాన్ని యథాపూర్వముగానే సాగించుచుండవలెనని కోరబడెను.

వైస్రాయిగారిప్రకటనయు, ఇండియా సెక్రెటరీఆఫ్‌స్టేట్ గారి ప్రకటనయు అసంతృప్తికరము లని దేశమంతటను సభలుజరిపి వాటిలోను, శాసనసభలలోను తీర్మానించవలెనని కార్యవర్గమువారు విన్నవించిరి.

— —

ప్రభుత్వ ముద్రణాలయపు పనివారి సమ్మె

హైదరాబాదు (దక్కన్), మెహరు.౨౦

కొన్నిరోజులనుండి ప్రభుత్వ ముద్రణాలయపు పనివారలు అధికారులకు తమ కోరికలను ఇదివరలో తెలిపియుండిరి. ఆకోరికలను తీర్చునంతవరకు పనిలో చేరుటకు వారలు నిరాకరించి సమ్మెకట్టినట్లు తెలియుచున్నది. అధికారులు వారల మొరలనుగూర్చి విచారణ చేయుచున్నట్లు తెలియుచున్నది.

— —

బ్రిటిషుప్రభుత్వమునకు కడపటిసూచన

లండనుపత్రికయగు "డెయిలీహెరాల్డ్" అనుపత్రికకు సి. రాజగోపాలాచారిగారు ఈక్రిందిప్రకటన పంపినారు.

"అల్పసంఖ్యాకుల సమస్యలవల్ల యేర్పడుచున్న చిక్కులగురించి అమెరీగారు చెప్పినమాటలకు ప్రత్యుత్తరముగ నేను సరసమైనసూచనను గావించుచున్నాను కేంద్రమునజాతీయప్రభుత్వమేర్పడవలెనను సూచనను బ్రిటిషుప్రభుత్వమంగీకరించినచో ముస్లింలీగుసభ్యుడు ప్రధానిగ నుండుటకును, అతడే తనకుతోచినవిధమున ప్రభుత్వవర్గము నేర్పరచుటకును, కాంగ్రెసుకార్యసంఘమువారు అంగీకరించునట్లుచేయుటకు నేను పూనుకొనగలను. బ్రిటిషుప్రభుత్వము నిజముగ సదుద్దేశ్యముగలదియైన, నాసలహాను అంగీకరించి తమసదుద్దేశ్యమును రుజువుచేసుకొనవలెను.

— —

సరిహద్దురాష్ట్రపు కాంగ్రెసుసంఘము

అల్పసంఖ్యాకుల రాజీనామా

సరిహద్దురాష్ట్రపు కాంగ్రెసుసంఘములో అధికసంఖ్యాకులు సంపూర్ణ అహింసావాదులు, అనగా కేవలము స్వరాజ్యసంపాదనకే గాక దేశరక్షణకుకూడ అహింసాయుధమునే ఉపయోగించగోరువారుగా నుండుటవల్ల ఖాన్‌అబ్దుల్‌గఫార్‌ఖాన్ గారు అల్పసంఖ్యాకులు రాజీనామానిచ్చినవల్ల సంఘమువారల ఐకమత్యముతో పనిచేయగలరని సలహానిచ్చినారు. కేంద్రకాంగ్రెసు కార్యవర్గమువారు బయటినుండి శత్రువుల దాడినుండియు యీదేశంలో అరాజకమైనఅల్లరులనుండియు దేశమును రక్షించుటకుమాత్రము అహింసను ఉపయోగించజాలమని గావించియున్న తీర్మానమునకు సరిహద్దు కాంగ్రెసుతీర్మానము విరుద్ధముగానుండుటవల్ల ముందుకు ఖుదాయీ ఖిద్మత్‌గర్ సంఘమువారు కాంగ్రెసుతో ఎట్టిసంబంధము గలిగియుండవలెనను విషయమై అబ్దుల్‌గఫార్‌ఖాన్ గారు ఆలోచించుచున్నారు. మరియు ఆకారణమువలన ఈ సంబంధమునుగూర్చి కాంగ్రెసు ... వారు ప్రస్తుతమునకు విరమించినారు.

— —

హరిజనపాఠశాల

బ్రాహ్మణపల్లి మెహరు ౧౯

ఈగ్రామము ఆత్రాఫ్‌బల్దాజిల్లాలో చేరినది, బీబీనగరమునకు రెండుమైళ్లదూరమునకలదు. ఇక్కడ ఒక ఖాన్గీపాఠశాలమాత్రముకలదు. దానిఉపాధ్యాయుడగు శ్రీ భద్రయ్యఅనుయువకుడు, నాకుమిత్రుడుకూడ. అతనితో నేనీక్రిందివిధముగాచెప్పగ అతడు అత్యంతఉత్సాహముతో అంగీకరించినాడు

మన గ్రామములో హరిజనులు అక్షరజ్ఞానములేక మద్యపదార్థములకలవడి తనతిండిలేక మలమలమాడుచున్నారు. తమకు తీరికసమయమందు వారికి విద్యాభ్యాసముచేసినయెడల నేను ఆట్టివారలకు పుస్తకములు పలకలు మొదలగునవి నేనుఉచితముగ ఇచ్చుచుండగలను అని చెప్పినంతమాత్రమున అతడుసంతోషముతో అంగీకరించెను. నాదాపు మూడుమాసములనుండి, సాయంత్రము ఆరుగంటలనుండి రాత్రి ౯ గంటలవరకు విద్యాభ్యాసముచేయుచున్నాడు. ఇప్పటికి ఆరుగురు బాలురుమాత్రమే విద్య నభ్యసించుచున్నారు. మామిత్రునిబోధవల్ల మద్యమాంసము మొదలగునవి విసర్జించినారు. తక్కినహరిజనబాలురు కూడ పాఠశాలలో ప్రవేశించితే చెప్పుటానికి ఉపాధ్యాయుడు సిద్ధముగా యున్నాడుకాని, వారురాకటానికి జంకుచున్నారు.

ఇట్లు

కుమ్మర కోదండరాంరెడ్డి

— —

మాగ్రామములో సభ జరుగలేదు

నేను అధ్యక్షతవహించలేదు

బ్రాహ్మణపల్లి, మెహరు ౧౯

ఇటీవల దివ్యవాణిపత్రికయందు మాగ్రామములో సనాతనసభజరిగినట్లు ఆసభకు నేనుఅధ్యక్షుడనయినట్లు, అట్టిసభలో పరాంకుశం పురుషోత్తమాచార్యులగారు బాల్యవివాహము నిషేధించవలదని తీర్మానముపెట్టినట్లు వాసంతకమునో ప్రకటించియుండిరి.

కాని మాగ్రామమునకు వారువచ్చి ఇంటింటికితిరిగి సంతకాలుతీసుకొని ఇంటివద్దలేనివారిదగ్గరికి కాపులవద్దికివెళ్లి సంతకాలుతీసుకొనిరి తరువాత నావద్దికివచ్చేవరకు మాగ్రామములోయున్న ఖాన్గీపాఠశాలముందు కూర్చొనియుంటిని. నాకుపైసంగతులు తెలిపిరి, నాకు వారికి వాదవివాదముజరిగెను, కాని తుదకు మేమువచ్చినందుకైన సంతకముచేయుమని నిర్బంధముపెట్టగ సంతకముమాత్రము చేసితిని కాని నా అధ్యక్షతన సమావేశముజరుగలేదు, పదిమందికూడినస్థలములో ప్రసంగించలేదు. ఇట్టిబూటకవార్తలను సనాతనప్రచారకులు పత్రికకెక్కించుటము న్యాయముకాదని నేను సనాతనసంఘమునకు వారి ప్రచారకులకు మనవిచేసుకొనుచున్నాను.

ఇట్లు

కుమ్మరకోదండరాంరెడ్డి

— —

హైద్రాబాదు సంచార గ్రంథాలయము

హైదరాబాదు(దక్కన్) మెహరు.౨౧

హైద్రాబాదులో సర్ అక్బర్ హైదరీగారి పేర నొక గ్రంథాలయము స్థాపించినారు. ఈ సంచారగ్రంథాలయముసంస్థాపనసభ మొన్న ఆస్ట్రమినాడు జరిగెను. అధ్యక్షులు నా॥ అబ్దులకీమ్ మంత్రిగారు ౫౦మంది హిందువులు తక్కిన వారు ముసల్మానులు ఈసభకువచ్చిరి. నా॥ బహద్దరుయార్జంగు గారు డాక్టరు హమీదుల్లాగారు యూత నరసింగరావుగారు నా॥ అక్బర్‌యార్జంగు గారు మాట్లాడిరి. నరసింగరావుగారు తెలంగాణాలో కొన్ని గ్రంథాలయాలు కొందరి అధికారులచేసకరింపులచేత మూయబడెను.అని చెప్పగా నా॥ బహద్దర్‌యార్జంగు గారు "గలత్"అని గర్జించిరి. "నేనుజరిగినసంగతే చెప్పుచున్నాను" అని నరసింగరావు గారు అనిరి. అధ్యక్షులవారు గ్రంథాలయాలు గురుకులములనియు విద్యాపీఠాలనియు ప్రశంసించున్నాను తరువాత ... ప్రభుత్వమువారు ... గ్రంథాలయాలలో వాదం పొందవద్దనియు బోధించిరి.

— —

హైదరాబాదు ఖాదీప్రచారసంఘం

హైదరాబాదు (దక్కను) ఆగష్టు ౨౬ ఖాదీధరించువారి సమావేశము ఆగష్టు ౧౮ ఆదివారం మౌల్వీ సయ్యదు సిరాజుల్ హసన్ తిర్మిజీ గారి అధ్యక్షతక్రింద వై. యం. సి. యస్ భవనమునందు చిత్తునియమావళి అంగీకరించుటకును, క్రొత్త కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనుటకు జరిగెను.

కొద్దిమార్పులతో చిత్తునియమావళి అంగీకరింపబడినపిమ్మట ఈక్రిందివారిని కార్యనిర్వాహకవర్గము గా ఎన్నుకొనబడెను.

శ్రీయుత సేట్ శ్రీ షేజీ గారు అధ్యక్షులు
" మందుముల నరసింగ రావు గారు ఉపాధ్యక్షుడు
" రామకిషన్ ధూత్ గారు సహాయకార్యదర్శి
శ్రీమతి జ్ఞానకుమారి హెడా గారు సహాయకార్యదర్శి
శ్రీయుత శ్రీధర్ వామన్ నాయక్, కోశాధ్యక్షుడు
మరి ౧౧ మంది సభ్యులును ఎన్నుకొనబడిరి.

తెలంగాణా మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతములకు ముగ్గురు ప్రాంతీయ కార్యదర్శులను నియమించు అధికారము కార్యనిర్వాహక వర్గము వారికివ్వబడినది.

ఖాదీప్రచార ఆవశ్యకతను గూర్చి అధ్యక్షుల వారి హితవాక్యములతో సభ ముగిసెను.

మతవిచారణసంఘాలు

(ఓ వి)

హైదరాబాదు (దక్కను) మెహరు ౨౦ ప్రభుత్వము వారు ఇటీవలనే ఒక ప్రకటన గావించియుండిరి. హిందువులకొక సమితిని, ముసల్మానులకొక సమితిని ఏర్పాటుచేసి ఒక సంవత్సరమైనదనిన్నీ ఆ సమితులు పర్యటనములు చేసి పూజాస్థలాలను చూచి తగువిధమైన సలహాలు చెప్పినారనిన్నీ తెలిపియుండిరి. హిందూమత విచారక సమితిలో ఈక్రిందివారు ప్రభుత్వము వారిచే ఏర్పాటు చేయబడి పనిచేయుచున్నారని తెలియవచ్చినది.

౧. శ్రీ కృష్ణస్వామి ముదిరాజు గారు
౨. " బాలాప్రసాదు అడ్వోకేటు గారు
౩. " పురందాసు బాబా "
౪. " వెంకటేశ్వర రావు కళ్యాణకర్. ప్రైవేటు ఉద్యోగి

అల్లరినిరోధము

సికింద్రాబాదు, మెహరు ౨౧

సికింద్రాబాదు రెజిమెంటల్ బజారులో హనుమాన్ దేవళము పూజారికిన్నీ అంటిపోయున వారికిన్నీ భూమినిగురించి వివాదము జరిగెను ఉభయపక్షాలవారును తమతమ వాదులను బలాలనుకూర్చుకొని చిన్న లడాయికి సిద్ధమైరి. అంతలో పోలీసువారు హాజరై బందోబస్తు కట్టుకొనిరి.

ఆరోగ్యప్రచారము

హైదరాబాదు (దక్కను) మెహరు ౧౩

హైదరాబాదు ప్రభుత్వము వారు గ్రామాలలో దేశభాషల ద్వారా ఆరోగ్యప్రచారము చేయుచున్నారు. ఆరోగ్యశాఖవారు మంచిశ్రద్ధ తీసుకొనుచున్నారు. ప్రతిజిల్లా డాక్టరున్ను మంచి మలిచ్చుటయే గాక ఆరోగ్యప్రచారమునకు చేయుట అనివార్యమైయున్నారు. ఉపన్యాసాలు, ఆరోగ్య పటాల ప్రదర్శనములు, సినిమాపటాలు చూపుట, మున్నగు పనులను చేయవలెను. ఆరోగ్యశాఖవారు ఉర్దూలోను ముల్కీ భాషలోను ప్లేగు, స్ఫోటకము' గత్తర, వారిజాడ్యాలను విశదీకరించే పటాలలో సిద్ధముచేసినారు. ఈవిధమైన పటాలను సిద్ధముచేసినారు. ఈవిధమైన పటాలను అద్దాలను సిద్ధముచేయుటకు ఒక చిత్రకారుని ఆదేపనిగా నియామకంచేసినారు. గతసంవత్సరం ౨౦౦ అద్దాల పటాలను సిద్ధముచేసి విద్యార్థులకు మాపించినారు.

వకీలుసనదు

హైదరాబాదు (దక్కను) మెహరు ౨౦

జనార్ధనరావు దేశాయి గారు సత్యాగ్రహము చేసి జెయిలుకుపోయి వచ్చినందున వారి వకీలు సనదు లాగుకొనియుండిరి. మరలయిప్పుడు ఉన్నతన్యాయస్థానం వారు అనుగ్రహించి వారికి వకాలతు చేయుటకు సెలవిచ్చినారు. వారితోకూడ మరి ముగ్గురు సనదులను లాగుకొనియుండిరి. వారికిఇచ్చినట్లు కానరాదు.

హైదరాబాదు హరికేన్‌నిధి

హైదరాబాదు దక్కను) ఆగష్టు ౨౭

ఈఆగష్టు ౧౫ నుండి ౨౪వ తేదీవరకు పైనిధికి వసూలైనవి పొకముల వివరము క్రింద తెలుపబడుచున్నది.

తేది	హాలీవసూలు		కల్దారు వసూలు
౧౪	రూ౩౦౧౧౩-౦-౩	రూ	౧౧౦౫-౭-౦
౧౫	" ౨౬౨౫౩-౩-౦	"	౫౧౩-౦-౦
౧౭	" ౧౨౧౪౬-౧-౨-౦	"	౭౩౭-౧-౨-౩
౧౯	" ౧౨౭౯౬-౬-౨-౬	"	౧౯౪౯౪-౩-౦
౨౦	" ౨౩౫౬-౨-౧-౨-౦	"	౪ ౭-౭-౦
౨౧	" ౨౨౭౯౩-౧౪-౩	"	౬ ౨౫-౨-౦
౨౨	" ౪-౨౦౬౯-౦-౩	"	౩౦-౦-౦
౨౩	" ౧౨౪౦౭౦-౨-౩	"	౫౧౩౫-౨-౬
౨౪	" ౯౭౩౭-౫-౧౧	"	౧౪౪-౨-౦

ఈకల్దారునుకూడ హాలీగా మార్చుచో ఆగష్టు ౨౪ తేదివరకు మొత్తముగా ౭౩౧౩౦౩-౯-౬లు వసూలైనవి.

హైదరాబాదు యుద్ధసహాయనిధి

ఈఆగష్టు ౨౪ తేదివరకు పైనిధికి మొత్తము హాలీ ౧౭౩౫౯౪-౭-౬ ఉన్ను. కల్దారు రూ ౨౫౫౦-౩-౫లు వచ్చినవి. ఇవి ఇంపీరియల్ బ్యాంకులో పైనిధి లెక్కకు జమకట్టబడినవి. ఆగష్టు ౨౪ తర్వాతచేరి పైనిధికి జమకట్టబడిన మొత్తము హాలీరూ ౧౭౬౩౦౧-౦-౧, కల్దారు రూ. ౨౫౬౫౪-౧౫-౫ ఈనిధిలోనుంచి రెడ్‌క్రాస్ మున్నగు పనుల కై పంపించిన మొత్తాలు హాలీ రూ౯౨౯౨౬-౧౪-౭, కల్దారు ౧౩౨౬౦-౭-౭ పోగా బ్యాంకులో హాలీ రూ౯౪౩౨౬-౧-౫లు న్ను, కల్దారు ౧౨౩౭౪-?-౫ ఉన్న నిలవయున్నది.

హైదరాబాదు (దక్కను), మెహరు ౧౯ ౨౨ ఆగష్టు తేదీవరకు పైనిధికి మొత్తము రాసతల ౨౨౭౧౨ కల్దారు రూపాయిలు వసూలైనవి.

నూనెగింజలు

హిందూదేశములో పండు నూనెగింజలను విదేశాలకు వ్యాపారార్థము తీసికొనిపోవుటకు ఓడలులేనందున ఈవ్యాపారం నిలిచిపోయింది. అందుచేత ఇండియా ప్రభుత్వము వారు రైతులకు నూనెగింజలు తక్కువగా పండించండి అని సలహాయిచ్చినారు. అయితే ఇంతవరకే ఈపంటలు సగమువరకు పండినవి. ఇంకా మాసములో నూనెగింజలు మార్కెటులోనికి రాగలవు. రైతులింకేమిచేయగలరు?

శ్రీసనాతనసతీ సమ్మేళనము

సికింద్రాబాదు మెహరు ౨౦

సికింద్రాబాదు శ్రీకన్యకాపరమేశ్వరీ దేవాలయములో హైదరాబాదు సికింద్రాబాదు నివాసులు నదరు తేదీన జరిగిన మహాసభలో ౩౦౦మంది సతీమతల్లులు సమావేశమగుచు నిజాంరాష్ట్ర హిందూబాల్యవివాహ నిషేధశాసనము బిల్లుపట్ల తమయసమ్మతిని తెలుపుచు గావించిన తీర్మానమును, మరియు "సనాతన సతీమహాసభ హైదరాబాదుస్టేటు" అను శాశ్వతసంస్థనొకటి స్థాపింపబడిన విధానముగల తీర్మానమును గావించిరి.

ఇట్లు
వంగపల్లి లీలాదేవి

లక్షాధిపతి అయిన గాడిద

డెక్సాస్ అనే నగరంలో ఒక లక్షాధికారి దగ్గ ఒక గాడిద ఉన్నది. అతడు దానికి రెక్స్ అనే పేరుపెట్టినాడు. అతడు చనిపోతూ తనకెవ్వరున్నూ వారసులులేరని ఒక్క ఈ రెక్స్ గాడిద మాత్రమే ఉన్నదనిన్ని దానికి తనయావదాస్తి కలక్ష డాలర్లు అనగా సుమారు ౨౫ లక్షల రూపాయిల ఆస్తిని వదలిపోయినాడు. యజమాని పేరు జేక్ హ్యారిసన్ అతనిపెండ్లాము చిన్నతనంలో చచ్చింది. ఈ గాడిద అమెదే అమె అనంతరం ఈ గాడిదనే అమెకుమారుగా ప్రేమించినాడు జేక్ చనిపోయ్యేముందు వీలునామా వ్రాసిపోయినాడు అయన చచ్చినతర్వాత ఆయనదూరబంధువులు దగ్గరిబంధువులు అందరూ ఆ దేపనిగా వీలునామాలో తమకేమైన దొరికిందేమో తీసుకొనిపోదామని వెళ్ళినారు. వీలునామాలో గాడిదకే ఆస్తిఅంతా ఇచ్చిపోయినాడని చదివేసరకు పాపం వచ్చినచుట్టాల చెవులంతా పొడవై పోయినవి. వచ్చినదారిపట్టుకొని యేమున్నూ వెళ్లిపోయినారు. చెవులుజాడించుకుంటూ అందించేది ఒక "రెక్స్" మహాశయుడుమాత్రమే! ఇంతటి ధనవంతుడైన జంతురాజు మరొకడు ప్రపంచములో లేడు. ఈ "రెక్స్" దొరవారికి మరెవ్వరు వారసులవుతారో ఏమో అదొక చిక్కుసమస్యయే. గాడిదలను తక్కువగా భావించేవారు తమ అభిప్రాయాలను ఇకనైనా మార్చుకోవలెను.

గోలకొండడైరీ సిద్ధం అయింది

దానిలోని విశేషాలేమంటే?

౧. ఉర్దూడైరీలకంటే చౌక. మంచి గ్లేజుకాగితాలమీద అచ్చైంది. సాధారణముగా యితర డైరీలసైజు ౩ × ౫ అంగుళాలు. ప్రతి ౧కి రు ౧-౦-౦ ఖరీదు. మాడైరీ అంతకన్న పెద్దది. సైజు ౪ × ౫½ అంగుళాలు. ఖరీదు ౧౨ అణాలు అనగా ఉర్దూడైరీకన్న పెద్దది. ధరలో దానికన్న నాలుగు అణాలు తక్కువ.

౨. ఉర్దూడైరీలలో ఆరంభంలో కొన్నివిషయాలు వ్రాయుచుందురు. అవి కేవలం ఖానూనీ విషయాలు. అవికూడా ౪౦ లేక ౫౦ పుటలకన్న ఎక్కువ ఉండవు. మాడైరీలో ౧౫౦ పుటల విషయాలున్నవి.

౩. ఈ ౧౫౦ పుటలలోని విషయాలేవంటే— శకాలు, చక్రవర్తి, రాజుల, యువరాజుల బిరుదులు, నిజాంరాష్ట్రచరిత్ర, జనాభాపట్టీలు, జిల్లాలు, తాలూకాలు, శాసనసభ- ఇప్పటిది- ముందు రానున్నది- శాబెహాకూమతు శాఖలు— వాటిక్రింది కచ్చేరీలు, సుంకముల ధరలు, మొగలాయి టప్పా, ఇంగ్లీషుటప్పా, తంతీవివరాలు, రాష్ట్రములోని చారిత్రికస్థలాలు, జాగీర్ల వివరాలు, సర్ఫెఖాసు, శాబెహాకూమతు సభ్యులు, పటేలుపట్వారీల స్కేళ్ళు, రైతులహక్కులు, రైతులఅధికారాలు. పట్టాదారులు, జమాబందీ ముఖ్యవిషయాలు, భూమిపన్నులు, అధికారుల చర్యలు. వర్తకసంబంధాజ్ఞలు, న్యాయస్థానరుసుములు, స్టాంపు శాసనములోని ముఖ్యవిషయాలు, వెట్టిచాకిరి, దేశీరాజుల గౌరవార్థపు తోపుకాల్పులు, రాష్ట్రపత్రికలు విజ్ఞానవిషయాలు, (ప్రపంచచిత్రాలు) సర్కారీ సెలవుదినాలపట్టీ, జాగీరు రైతుల హక్కులు, పంచాంగం పీఠిక. హిందువుల పండుగల పట్టీ, కార్తెలపట్టీ. పూర్తిపంచాంగం ఇవన్నీ గాకుండా ఉర్దూలిపి భాషలోనే వకీళ్ళకు పనికివచ్చే నమూనా ఫారములుకూడా ముద్రించి చేర్చినాము.

ఇవి యీడైరీలోనివిశేషాలు. ఖానూను సంబంధమగు విషయాలువిపులముగాహవాలాలతో వ్రాయబడియున్నవి తర్వాత ౩౬౫దినాలకుగాను ౩౬౫పుటలను ఏర్పాటుచేసినాము. పైగా ౧౩౪౯ ఫస్లీలోని ఆజూర్ నెల ౩౦ దినాలపుటలుకూడా యెక్కువగా ముద్రించినాము. ఈప్రకారము ౩౬౫ + ౩౦ యుత్తము ౩౯౫ పుటలకు ౩౯౫ దినాలకుగాను నిర్ణయించి ముద్రించినాము. ప్రతి పుటపైన ఈస్వీ, శకము, ఫసలీ హిజరీ నాలుగు తేదీలిచ్చియున్నాము ఈడైరీ ఉర్దూడైరీలకన్న ఏవిధంగా లోపించిందో ఎవరైనా చెప్పగలరా? ఆంధ్రులకొరకై ఇంతటి విశేషాలతో, ఇంతశ్రమతో, ఇంతఅగ్గువగా మేమీడైరీని సిద్ధం చేసినామనువిషయాన్ని ప్రత్యాంధ్రుడున్ను జ్ఞాపకం ఉంచుకోవలెను.

పత్రిక చందాదారులకు క్యాలికో బైండుగల ౧౨ అణాలు మాత్రమే. ఇతరులకు ౧౪ అణాలు.
చర్మపుపైపు మూలలు గలవి. రు ౧పూర్తి చర్మముపై రు ౨
చర్మముది ఆర్డరిచ్చిననే తయారు చేయబడును-

మేనేజరు గోలకొండపత్రిక.
హైద్రాబాదు-దక్కన్ అసిఫ్ నగర్ క్యాంపుమోగలుపు.

నిజాంరాష్ట్ర జాగీరు రైతుసంఘము

(విలేఖరి)

హైదరాబాదు(దక్కను) మెహర్ ౨౦న జరిగిన ౧౦ మె. గాను ౧౯౪౦, తారీఖున పై సంఘముయొక్క కార్యనిర్వాహకసభ సమావేశము శ్రీ గణపతిరావు దేశపాండ్యా, హైకోర్టువకీలుగారి అధ్యక్షతతో శ్రీయుత వేంకటరంగారెడ్డి, హైకోర్టువకీలుగారి కార్యదర్శిగారి కార్యస్థానమగు "శ్రీసదనము"లో సమావేశమైనది. ఈసభలో జరిగిన చర్యలు

౧. ౩౦ అమర్దాదు ౧౩౪౯ ఫ. నాడు జరిగిన సభాసదుల మహాజనసభయొక్క చర్యలు చదువబడినవి.

౨. జాగీరుప్రజలనుగురించిన వివరములు అయా జాగీరులనుండి తెప్పించుకొనుటకుగాను సిద్ధపరుపబడిన ప్రశ్నావళియొక్క చిత్తు చదివి అంగీకరింపబడినది. ఈప్రశ్నావళియొక్క ప్రతులు (౧౦౦౦) అచ్చొత్తించి, సహాయులకుపంపి వివరములు తెప్పించుటకు కార్యదర్శికి అధికారమియ్యబడినది. ప్రభుత్వమువారిచే ప్రకటింపబడిన గ్రామవివరముల పట్టికలు అన్ని జిల్లాలవి తెప్పించి, వాటినిబట్టి జాగీరు పాయగా సంస్థానముల ఎస్టేట్లు మున్నగువాని గ్రామములను విడదీసి ఏయే యిలాకాలోని గ్రామములు ఏవో తెలుపరచి, వాని ఆయాయిలాకాలక్రింద మార్చి జాగీరు యిలాకాల రిజిస్టరు సిద్ధపరుచుటకై జస్టరు నమూనాను అంగీకరించనైనది.

౩. జాగీరుప్రజలకొరకు ఒక ఆలోచన ఉపసంఘమును ఏర్పరచువిషయమున చాలసేపు చర్చజరిగినమీదట విషయముయొక్క ప్రాముఖ్యమునుబట్టి దీనిని రాబోవుకార్యనిర్వాహకసభలో మరల ప్రవేశపెట్టుటకు తీర్మానించబడినది

౪. జాగీరుదారుల కాన్ఫరెన్సులో జాగీరుప్రజల కష్టనిష్ఠురముల నాలోచించుటకై తగినప్రాతినిధ్యముండునని కాన్ఫరెన్సు అధికారులు కొంతకాలముక్రింద ప్రకటించియుండిరి. ప్రాతినిధ్యముయొక్క వివరములెట్టివో అహ్వానసంఘమువారికి వ్రాసి తెలిసికొనుటకై కార్యదర్శికి అధికారమియ్యబడినది.

౫. జాగీరులయొక్క ఆదాయము అంతయు జాగీరుదారులయొక్కయు వారిబంధువులయొక్కయు కుటుంబపోషణమునకుగాను ప్రభుత్వమువారిచ్చినారు కనుక అట్టి ఆదాయమునుండి జాగీరుప్రజలవిద్యా, ఆరోగ్య, క్షేమ భివృద్ధికొరకు ద్రవ్యమును ఖర్చుచేయవలసినబాధ్యత ఏమాత్రము లేదనియు, అట్టిబాధ్యత జాగీరుదారులపైన ఉన్నదని ప్రజాహిత కార్యవాదులగువారు పొరపాటుపడి పత్రికలలో వ్రాయుచుండుట భ్రమాజనితమనియు కొన్నిమాసములక్రింద నిజాంరాష్ట్ర జాగీరుదారులసంఘమువారు తీర్మానించియుండిరి, కనుక జాగీరుప్రజలకు పైఅవసరములను పూర్తిచేయుటకు తగిన ఏర్పాటులను ప్రభుత్వముఖర్చుతోనైనను సరే జాగీరుదారులవ్యయముతోనైనను సరే చేయించవలసినదని సర్కారువారి మార్గుబారి మహా వారికి జాగీరు రైతుల సంఘముపక్షమున వ్రాయవలసిన చిత్తు వా ఉను సభవారు అంగీకరించిరి, మరియు ఈమహజరును ప్రభుత్వమువారికి పంపుటయేగాక ఈముఖ్యాంశమును పరిష్కరించుటకై సర్వప్రయత్నములను జరుపవలసినదిగా కార్యదర్శికి అధికారమియ్యబడినది.

౬. పాయగా ఇలాకాలోని రాజేశ్వర్ అను గ్రామములలో ప్రజలవలన పెట్టబడిన ఖాన్గిపాఠశాలలను పాయగాఅధికారులు ఎత్తివేయించిన విషయము చర్చింపబడినది. ఈవిషయమున శ్రీ. రామారావు వకీలు ఉమ్రాగారికి వ్రాసిన కాగితములు తెప్పించుకొని ప్రభుత్వమువారితో ఈవిషయమున తగిన వ్యవహారము త్వరలోజరుపుటకు కార్యదర్శిగారి కధికారమియ్యబడినది

౭. ఆదాయవ్యయముల లెక్కలు మామకొనబడినవి.

౮. ఈసంఘపు కార్యములను ప్రత్యేకవాహకమును జరుపుటకు అలవెన్సుపైన ఒకముంషీ ఏర్పరచుట అంగీకరింపబడినది

అధ్యక్షునకు వందనములతో సభ ముగిసినది

కావలయును

నిజాంరాష్ట్రమునందు [illegible] పనిచేయుటకై [illegible] కావలయును. [illegible] ప్రత్యేకముగా [illegible] యీక్రిందివారితో తెలుసుకొనుడు

ఏ. కె. హారవు యూనిట్ [illegible]

సన్‌లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ ([illegible])

2095 సుల్తాన్ బజార్, హైదరాబాదు

Khan - Sons

ఋణపరిష్కార సంఘాలు

గతసంవత్సర నివేదిక

హైదరాబాదు (దక్కను) మెహరు ౨౦

ప్రభుత్వమువారు రైతుల ఋణపరిష్కారానికై ఒక శాసనముద్వారా ప్రతి తాలూకాలో ఋణపరిష్కార సంఘాల నేర్పాటు చేయుటకై శాసించియుండిరి. తదనుసారముగా గతసంవత్సరము కొన్ని తాలూకాలలో ఈసంఘా లేర్పాటయ్యెను. వాటినివేదికను సంగ్రహముగా ఈక్రింది విధముగా ప్రభుత్వ ప్రకటనశాఖవారు తెలుపుచున్నారు

ఋణపరిష్కారములలో చెప్పుకోన తగినంత పనికాలేదు. ఇదికొత్తపద్ధతి కావున దానిలో చాలా చిక్కు లుండినందున ఈపని పట్టినది ౧౩౪౯ ఫసలీలో ఋణపరిష్కారసంఘము స్థాపించబడెను, అదేయేడు ౭ తాలూకాలలో పరిష్కారసంఘాలు ఏర్పాటుచేయబడెను వాటికి ౨౭౪౯ దరఖాస్తులు (విజ్ఞప్తులు) పెట్టుకోబడెను ఈవిజ్ఞప్తులలో పరిష్కారముజేయగోరిన మొత్తము ౨౯ లక్షల ౫౪ వేలరూపాయీలు అందులో ౧౧౧౬ విజ్ఞప్తులుండినవి. అందలిమొత్తాలు ౫ లక్షలదిల్లర అవిపరిష్కారముచేయక నిరుపయోగబడెను

మిగతా ౨౧౩౬ విజ్ఞప్తులలో ౨౧౧౭ కేసులలో ౨౪,౧౧,౦౧౯ రూపాయీల మొత్తముగా ౧౫,౬౧,౫౪౮ రూపాయీలపై పరిష్కరింపబడెను. అనగా రూపాయిలో [illegible] (మూడవభాగము) తగ్గింపబడెను. ఈపరిష్కృతి మొత్తాన్ని అరేళ్లనుండి ౧౭ఏండ్లపరిమితికాలములో వాయిదాగా చెల్లించుటకు పరిష్కరింపబడెను

అందులో కొంత మొత్తానికి బాకీక్రిందికి గాను ౧౨౦ ఎకరాలభూమిని కౌలుకుగాను [illegible] రూపాయీలక్రిందికట్టించి పరిష్కారము చేయబడెను. ౨౧౭ ఎకరాలభూమినిఅమ్మకం ౧౯౯౦ రూపాయీల మొత్తం పరిష్కారం చేయబడెను.

ఈ ఋణపరిష్కార సంఘాలవలన ఎక్కువ ఉపయోగము లేని కారణ మేమన పరిష్కారమైన మొత్తాన్ని ఇప్పించేమార్గము కనబడలేదు, అందుచేత ప్రభుత్వమువారు భూమి గిర్వీ బేంకులను స్థాపించుచున్నారు అట్టి బేంకులు ఈపరిష్కార సంఘాలకు సహాయపడును. పైగా ఈ కొద్దికాలంలోజరిగినపనిని రైతులు గ్రహించలేకపోయారు. సాహుకార్లుకూడా ముందుకురావచ్చుటలేదు, ౧౩౫౦ ఫసలీలో ౧౭పరిష్కారసంఘాలు ఎక్కువగా స్థాపించబడెను. ఈవిధంగా ఇప్పుడు మొత్తం ౨౪ సంఘాలున్నవి ఇంకా ఎక్కువగా సంఘాలను ప్రభుత్వంవారేర్పాటు చేయుచున్నారు

హైదరాబాదు ఖాదీప్రచారక సంఘం

హైదరాబాదు నగరవాసులలోని ఖద్దరుధారులందరికలిసి సామాన్యులమగుమాపై నిర్వహణబాధ్యతను మోపిరి. ఖద్దరుఅభిమానుల సహకారముతో మేము మాబాధ్యతను సక్రమ నిర్వహించగలమని విశ్వాసము మాకుగలదు,

సంవత్సరముపొడుగునను, దేశగ్రామకు వ్యవసాయదారులకు చేతినిండ పనిచూపగల్గినచో నిరుద్యోగసమస్యను చాలావరకు పరిష్కరించినవారమగుదుము. ఈధ్యేయమును సాధించునిమిత్తము భారతదేశమునందు అఖిలభారత చరఖాసంఘము పనిచేయుచున్నది గంటలు పనిచేయువానికి కనీసము [illegible] అయినను గిట్టునట్లు నూలువడకువారికూలీ నిర్ణయించబడినది. తక్కువ కూలి నూలువడుకువారికి లభింపకుండరాదని యావన్మంది భారతీయుల అఖిలభారత చరఖాసంఘమువారి విక్రయశాలలోనే ఖద్దరును కొనవలెను.

అఖిలభారత చర్ఖాసంఘము వ్యాపారలాభములకై నడుపబడుటలేదనియు కేవలము మానవసేవకై పనిచేయుచున్నదనియు, ఎల్లరు తెలుసుకొనవలసినవిషయము. ప్రతి ఒక్క రూపాయి ఖద్దరులోను ౦-౩-౬ ప్రత్తి పండించు రైతుకును, ౦-౪-౬ నూలువడకు వారికిని ౦-౫-౦ నేతవానికిని చెందుచున్నది. మిగతా ౦-౩-౦ సంస్థనిర్వాహణకై వినియోగింపబడుచున్నది. గాన ఉదారులగు నిజాంరాష్ట్రవాసులు ఖద్దరును ధారాళముగా నుపయోగింతురని కోరుచున్నాము.

ఈసంవత్సరము రాష్ట్రమునందు కనీసము ౨ లక్షలఖద్దరునైనను విక్రయింపవలెనని ఈసంఘమువారి ఆశయము ఈరాష్ట్రమునందంతటను ఖిలను నేర్పాటుచేయుటకో ఈపని సుసాధ్యమగును. ౧౮సంవత్సరముల వయస్సును మించినవారును సదాచారపత్రముపొందిన ఖద్దరుమాత్రమే ధరించువారును ఖాదీప్రచారక సంఘములో సభ్యులుగా చేరవచ్చును. ప్రవేశరుసుము లేదు. సదాచారపత్రముపొందిన ఖద్దరుమాత్రమే ధరించవలెనని ప్రమాణపత్రముపై సంతకము చేసినవారే సభ్యులగుదురు.

సేర్ ప్రేమ్‌జీ మేఘ్‌జీ అధ్యక్షులు

సేర్ రామకిషన్‌జీ సూత్ గా. కార్యదర్శి

బళ్లలో హిందువులకు భగవద్గీత

(సింధురాష్ట్రము)

హిందూవిద్యార్థులధిక సంఖ్యగానుండి, ప్రభుత్వ ధనసహాయముపొందుచున్న బళ్లలో భగవద్గీత చెప్పుతరగతులను ఏర్పాటుచేయవలసినదని సింధురాష్ట్రప్రభుత్వమువారు ఆజ్ఞాపించినారు. ఈరాష్ట్రములోని అన్ని ప్రాథమిక పాఠశాలలలోను, సెకండరీ పాఠశాలలలోను, మహమ్మద్ ఎక్బాల్ గారి "హిందూస్థాన్ హమారా" అను గీతమును జాతీయగీతముగా పాడవలెనని ప్రభుత్వమువారు ఆజ్ఞచేసినారు. ఈలోగా ఈగీతము సింధిభాషలోనికి తర్జుమాచేయుంచుటకు యత్నించెదరు. అదిసాధ్యముకానిచో క్రొత్త జాతీయగీతమును రచించెదరు.

సింధురాష్ట్రమందుసుక్కూరుజిల్లాలోనుండు జిల్లా ఘనీగునుబట్టి జరిగినముసల్మానుల సత్యాగ్రహము అందరికిని తెలిసియున్నదే. ఇట్టి సత్యాగ్రహాలను అల్లాబక్ష్ గారు ప్రధానమంత్రిగానున్న కాలములో ప్రభుత్వమువారు అరెస్టుచేయించియుండిరి. వారిపై అభియోగము కూడ పెట్టబడియుండెను. ఇపుడు సింధుఅసెంబ్లీలోని హిందూసభ్యులతో కొందరు ముస్లింలీగుసభ్యులు కలిసి ఏర్పడినమంత్రివర్గమువారు అట్టిపనులందివిషయములో రాజీపడుటకు నిశ్చయించినారు. కాని సింధుఅసెంబ్లీలోని హిందూసభ్యులు ఈ నిశ్చయమును ఆక్షేపించుచున్నారు. ఎందుకనగా ఈ క్రొత్తమంత్రివర్గమువారు అధికారములో ప్రవేశించుటకు పూర్వము సెంబరుపైకతెచ్చిన అభియోగములవిషయములో జోక్యము కలిగించుకొననియు, న్యాయవిచారణకు అడ్డుతగులమనియు చెప్పియుండిరట ఈవాగ్దానమునకు ప్రస్తుతనిశ్చయము విరుద్ధమనిరాక్షేపణ.

సింధురాష్ట్రములో అశాంతి

ఇండియా ప్రభుత్వసభ్యుని రాక

సింధురాష్ట్రములో అశాంతినిగురించి ప్రత్యక్షముగా తెలిసికొనుటకు గాను ఇండియా ప్రభుత్వసభ్యులగు రెజినాల్డ్ మాక్స్వెల్ గారు అగస్టు ౧౫వతేదిన కరాచికిదయచేసిరి. మూడురోజులవరకుండి సింధుమంత్రులు తమలోతాము ముచ్చటించుకొనుచున్నారు. నేడు మంత్రివర్గసభ జరిగెను. మాక్స్వెల్ గారుమంత్రులతో సంప్రదింపులు జరిపెదరు. సుక్కూరు అల్లర్ల కారణములనుగురించి న్యాయమూర్తి వెస్టను గారు ప్రచురించినరిపోర్టు ను ఇంతవరకు ప్రచురించలేదు. రాష్ట్రములో అశాంతిని మంత్రివర్గముతో తొలగింపజాలక పోయినందుకు అసమ్మతితెల్పుము పార్లమెంటరి కార్యదర్శి గులాముల్లీ గారు రాజీనామా ఇచ్చుటవల్ల ఈవిషయము సరికి ప్రాముఖ్యము పెంచుచున్నది

సాంగ్లీ సంస్థాన ప్రజా స్టేట్ కౌన్సిలు

౧౩ మంది ప్రజాప్రతినిధులరాజీనామా

సాంగ్లి స్టేటుకౌన్సిలుయొక్క సమావేశము స్టేట్ కౌన్సిల్ అధ్యక్షుడగు దివాన్బహద్దర్ బర్వే గారి అధ్యక్షతను సమావేశమయ్యెను.

సాంగ్లీ రాజాసాహెబుగారు సభను ప్రారంభించుచు నాజీ ఉపద్రవమును గూర్చియు, భారతదేశములో నన్ని పార్టీలవారును బ్రిటిషువారికి తోడ్పడవలసిన ఆవశ్యకతను గూర్చియు ప్రస్తావించిరి.

సంస్థాన వ్యవహారములనుగూర్చి ప్రస్తావించుచుచు యికపరలో సంస్థానాధికారులును, ప్రజలును, ఏకీభవింపని విషయము లనేకము లుండెననియు, ఇరువురి ఆశయము అభివృద్ధి, ప్రజలసుఖమే గావున మాటిమాటికి సమావేశమై మితభావమున చర్చించి, విభేదములను తొలగించుకొనవచ్చుననియు వారుచెప్పిరి.

క్రొత్త రాజ్యాంగమును ... ఎన్నికలు ... గఫుట అలస్యముగ్యు ... ప్రజలతోను సహాయ సహకారములతోను తోడ్పడవలెనని ... ఆమనోరథము నెరవేరనచో సంస్థానములో సహాయోగించుటకు సాంగ్లీవారు ... సందర్భమున చెప్పిరి.

ప్రజాప్రతినిధుల రాజీనామా

క్రొత్తఎన్నికలను అన్యాయముగా జరిపినందులకును, ... సభయొక్కటి అలస్యముగా నుంచినందులకును రాజాగారివద్దకు ప్రజా సభవారు రాయబారము వెడలగోరగా నిరాకరించిన విషయమునకు ప్రత్యుత్తరము ... అసమ్మతి

రాయచూరులో వజ్రము

హైదరాబాదు(దక్కన్) ఆగస్టు౨౮

రాయచూరుకు సమీపములో నుండే ... గ్రామంలో ఇటీవల ఒక పెద్దవజ్రదొరికిందట. డాక్టర్ హెరల్డ్ ఆనేవారిని దానిని పరీక్షించేటానికి ఏర్పాటుచేసినారు. ఈ రాష్ట్రములో ఇంకాగను లెక్కడున్నవో పరీక్షించుటకు వీరు కొంతకాలముండి ఏర్పాటుచేయబడినారు.

తెలుపులకి ... ప్రజాప్రతినిధులలో౧౫ మంది రాజీనామానిచ్చిరి.

"ఆధునిక యూరోపియను కురుక్షేత్ర మహాసంగ్రామం"

హైదరాబాదు (దక్కన్), ఆగస్టు౨౩

పైవిషయమును పురస్కరించుకొని హిట్లరు క్రొత్తలనుసర్గము తెలుగు పాటలను ౪౦-౫౦ పంక్తులవరకు వ్రాసినవారిలో ఉత్తములకు ఒక ౨౦ గారుపతకం ఇవ్వబడును. తెలుగు మరాటీ కన్నడీలలో వ్రాయవచ్చును. నిజాంవిజయపత్రిక వారు ఈబహుమానాన్ని ఇచ్చుదురు.

ఇండియాలో చిన్న పరిశ్రమలకు జపాను యంత్రములు

ఇపుడు యుద్ధమువల్ల ఇంగ్లాండునుండి యిండియాకు యంత్రములు వచ్చుచుండుటలేదు, కాబట్టి చిన్న పరిశ్రమలకు కావలసిన యంత్రములు జపానునుండి తెప్పించుట అవసరమనియు. అందుకు సహాయము చేయవలసినదనియు భారతీయపారిశ్రామిక సంఘమువారు జపానుకు ఇండియావర్తకపు కమిషనరుగ పోవుచున్న యస్. కృష్ణమూర్తిగారిని కోరినారు.

సంవత్సరము చందా
౭-౮-౦ రూపాయలు
ఆరుమాసాలకు
౩ రూ...
బ్రిటిషిండియాకు
సంవత్సరం చందా
౧-౮-౦ కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses in the Dominions

Best Medium for Advertisement

Volume **15** **Hyderabad-Dn.** **Thursday 29 August 1940** *Number* **34**

ఉస్మానియా విద్యార్థుల అల్లరి

(మొదటిపేజీ తరువాయి)

అడిక్‌మెట్టు రైలుస్టేషను నుండి లింగంపల్లికి వచ్చువరకు విద్యాపీఠాధికారులు, నవాబ్ మెహిదీయార్జంగు బహద్దరు గారు మరికొందరు కళాశాలాధికారులు ఎదురుగా వచ్చి "మీవివాదాలను కళాశాల ఆవరణంలోపలనే పరిష్కరించుకొనవలెనుకాని ఇట్లు చేయకూడదుసుమా" అని మందలించిరి కాని విద్యార్థులు ఆపెద్దలహితవును లెక్కపెట్టకుండా కూతలువేయుచు వెళ్ళిపోయిరి

ఈ ఊరేగింపు ప్రధానమంత్రిగారియింటిని సమీపించునప్పుడు అక్కడిపోలీసువారు వారిని ఆపప్రయత్నించిరి. కాని విద్యార్థులఆవేశం అందర పోలీసు సైన్యంకూడా ఆగేఅట్లు కనబడలేదు

పోలీసువారు చేతులు పిసుకుకుంటూ నిలబడిచూస్తూఉండినారు. ఆయినామరల ప్రయత్నించిచూచినారు అక్కడిగివినకపోతే లాఠీచార్జితో విద్యార్థులకు స్వాగతమిచ్చినారు కొందరివిద్యార్థులకు దెబ్బలుతగిలెను. వారినివెంటనే ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సకై చేర్చివేసినారు, లాఠీలనుకూడ లెక్కపెట్టకుండా విద్యార్థులు జోరబడి ప్రధానమంత్రిగారి బంగ్లాచేరినారు. అచట ప్రధానమంత్రిగారు చల్లనిమాటలలో వారిని శాంతిపరుపజూచినారు.

"విద్యాపీఠవిద్యార్థులారా మీరునాపిల్లలవలె నాకు ప్రియమైనవారు. తప్పు చేసినవారికి తగినశిక్షయిప్పింతును. మీరొకకమిటీనిర్ణయించిపంపుడు" అనిచెప్పినారు ప్రధానమంత్రిగారికి ఆదినము చాల జ్వరము వచ్చుచుండినను వారు ఓపికతో విద్యార్థులను మాట్లాడుటకవకాశమిచ్చినారు. ఇంతలో పోలీసు గారునువచ్చినారు మరల ఏదో వివాదం అప్పుడుజరిగెను, ఈ వివాదమునందు పోలీసులకు దెబ్బలుతగిలి నెత్తిపైన గాయములుకలిగెను. తుదకు విద్యార్థులు తమలోనుండి కొందరిప్రముఖుల ను ఏరి చూపించినారు వారే తమకమిటీయునిర్ణయించినారు. ఆకమిటీద్వారా విద్యార్థులు కోరిన కోరికలేవనగా

౧ తమకు, కొరడ చేసిన అధికారులను బరతరఫ్ చేయవలెను. విద్యాపీఠవిషయాలలో పోలీసులు దఖల్ ఇయ్యకూడదు.

౨ పోలీసుగారును స్లాటర్ గారును వ్రాతమూలకంగా క్షమాపణ కోరుకొనవలెను.

౩ రైల్వేలోను బస్సులలోను తమకైప్రత్యేకమును ఏర్పాట్లుచేయవలెను

౪ ఇప్పుడుకళాశాల మూసివేయవలెను.

౫ విద్యాపీఠములో జరుగు వ్యవహారములను విచారించుటకు ప్రత్యేక విద్యాపీఠ న్యాయస్థానమేర్పాటు చేయవలెను.

మొత్తానికి ఒక కమిషనేర్పాటుచేసి విచారింతురని తెలియవచ్చినది ఇపుడు సోమవారము వరకు కళాశాలమూతవేయబడినది.

ప్రధానమంత్రిగారి బంగ్లానుండి విద్యార్థులు బయటికివచ్చినతర్వాత కొన్ని ఆమెరా లారీలలోను కొన్ని కిరాయబస్సులలోను ఎక్కి ధైర్యంకరముగా కూతలుపెట్టుచు ఊరేగింపు బయలుదేరిరి "జామే ఉస్మానియా జిందాబాద్" "షాహేఉస్మాన్ జిందాబాద్" "పోలీసు స్లాటర్ ముర్దాబాద్" అని చేతులూపుచు తర్జనీలు చూపుచు గొంతుచించుకొని అరుచుచు ... మోటారులారీలలో లోపలను ప్రక్కలలో పైటాపుభాగంమీదను క్రిక్కిరిసికూర్చుని మహాధ్వనులనుచేయుచు ప్రధానమంత్రిగారియింటినుండి ఉస్మానియా హాస్పిటలు మధ్యగల నగరప్రదేశములో రెండుమారులు తిరిగినారు, బుధవారమునాడు సిటీకాలేజి విద్యార్థులు సానుభూతిసమ్మె కట్టి కాలేజీకిపోలేదని తెలిసినది

... ...

బహదర్ యార్జంగుగారి ప్రయాణము

బహదర్ యార్జంగుగారు ఆగస్టు ౨౭ వతేది సాయంత్రము బొంబాయిమైలులో ప్రయాణమైపోయినారు

విద్యార్థులలో సాంప్రదాయికత

ఉస్మానియా కళాశాలలోని విద్యార్థులు ఇటీవలతమ యెన్నికలలో మతావేశా సాంప్రదాయికతను ప్రకటించుట చాలగర్హ్యమగు విషయములో హైద్రాబాదు సుల్తాన్ బజారులోని శామేడీ సంఘమువారు తీర్మానించినారు. మరియు ప్రధానమంత్రిగారు ఇటీవల బొంబాయి విద్యాపీఠస్నాతకోపన్యాసములో ప్రకటించిన అభిప్రాయాలను మెచ్చుకున్నారు

— —

బాల్కను ప్రాంతములో ఆందోళనకరస్థితి

ఇటలీ గ్రీసులమధ్య సంఘర్షణము

హంగరీ రుమేనియా సంభాషణల విరమణ

బాల్కను ప్రాంతములో వ్యవహారములు ఏదోసంఘర్షణకు కాలుదువ్వు ధోరణిలో కనిపించుచున్నవి. ఒకప్రక్క రుమేనియా, హంగరీల సంఘర్షణ. ఇంకొకవైపు ఇటలీగ్రీసుల సంఘర్షణ ముఖ్యములు,

హంగరీ రు కోరుచున్నకోర్కెలకు జర్మనీవారు బలమిచ్చుచున్నట్లులేదని అనుకొనుచున్నారు. హంగరీవారు రష్యావారి సహాయమేమైన దొరకునేమోయని విచారించగా, తమ ట్రాన్సిల్వేనియా విషయమేదియు పట్టదని జవాబు లభించినట్లును చెప్పుచున్నారు. రుమేనియాప్రజలలో ఎవరిదేశాలప్రజలను వారిదేశాలకు మార్పించుకొనవలసినదేకాని దేశభాగాన్ని ఇచ్చివేసేపద్ధతి ఎంతమాత్రము తగదను అర్భాటము హెచ్చినది ఇక ట్రాన్సిల్వేనియాలో కార్మికనాయకుడైన మానియో గారు ట్రాన్సిల్వేనియాను హంగరీకియరాదని ప్రారంభించిన ఆందోళన తగ్గుటలేదు.

ఈపరిస్థితులలో టూర్ను సెవరిన్‌లో హంగరీ ప్రతినిధులకును రుమేనియా ప్రతినిధులకును జరుగుచున్న సంభాషణలు ఆగస్టు ౨౪వతేది విరమించబడినవి. హంగరీప్రతినిధులు అవెంటనే తమదేశానికిప్రయాణమైరి హంగరీకోరికలను "ఇప్పుడుగాని, రేపుగాని, ఇకముందెన్నడుగాని" రుమేనియా అంగీకరించజాలదని రుమేనియాప్రతినిధులతో ఒకడుచెప్పినాడు.

అగస్టు ౨౬వతేదిరాత్రి రుమేనియాప్రతినిధుల నాయకులు హంగరీ, బల్గేరియాల ప్రతినిధులతో జరిగిన సంభాషణల విషయములను రుమేనియా రాజుగారి అధ్యక్షతన జరిపిన "క్రౌన్ కౌన్సిల్" సమావేశంలో తెల్పిరి. ఈసభతర్వాత రుమేనియా రాజు అగు కెరోలుగారు సేనలకివవలసియున్న సెలవులను రద్దుచేసి రిజర్వుమనుష్యులనుకూడ సంసిద్ధపరచుటకు ఆజ్ఞను జారీచేసిరి రుమేనియా ఉపప్రధాని "చీఫ్ ఆఫ్ జనరలు స్టాఫ్" ఉద్యోగమునకుమారెను

సైనికసంబంధ సన్నాహాలు

రుమేనియాసేనలు హంగరీవైపు సరిహద్దువద్ద జాగ్రత్తగా గమనించుచుండ, ౫ రుమేనియా యుద్ధనౌకలు దాన్యూబునదిపై జాగత్తగా కాపాడుచున్నవి అక్కడ విమానములదాడినుండి రక్షణలు ... ఏర్పాటు చేయుటకు ఆజ్ఞ ... అగస్టు ... రెండు డివిజనుల సేనలు ... ట్రాన్సిల్వేనియా సరిహద్దువైపు పంపబడినవట ... సేనలు ... రుమేనియా ... [illegible]

... రుమేనియాహంగేరీలు ... తమ ... పోరాడుచున్నవని ఒకవార్తవచ్చినది.

బల్గేరియా

బల్గేరియా ప్రతినిధులతో రుమేనియా ప్రతినిధులు అంగీకరించిన విభాగపరిష్కారసూచనలకు ... ప్రభుత్వముల అంగీకారమును సంపాదించగలిగినారు క్రెమోవాలో బల్గేరియా ప్రతినిధియగు పోమెనాఫ్ గారు ... ప్రతినిధియగు ... గారితో అగస్టు ... వతేది మధ్యాహ్నము సంభాషించి ... విమానములో తమదేశ ప్రధానినగరమునకుపోయిరి అగస్టు ౨౪వతేది సాయంత్రము క్రెమోవాలో బల్గేరియా రుమేనియా ప్రతినిధుల సంభాషణలు ... కడపటి సంపూర్ణాంగీకారము కుదిరినది,

దక్షిణ డోబ్రుజా భాగీకై ప్రకటన

బల్గేరియాకు రుమేనియా ఇచ్చుట క... చిన దక్షిణ డోబ్రుజాలోని కాలియాక్రా, దురోస్టర్ అను రాష్ట్రముల రుమేనియాప్రజలు సకాలములో తమ పైరుపంటలను కోతలుకోసి ఆ డోబ్రుజానుండి లేచి రుమేనియాలోనికి వచ్చివేయుటకు సిద్ధముగా నుండవలెనని ఒకప్రకటన గావించబడినది

ఇటలీగ్రీసులు

ఇటలీప్రభుత్వమువారు గ్రీసు ప్రభుత్వమువారిని, సదరు రెండవవారికి బ్రిటిషుప్రభుత్వము ఇచ్చిన గ్యారంటీని వదలుకొనవలసినదని బెదరించినట్లు వార్తలు వచ్చినవి ఇటలీ అధికారులు వాటినిఒప్పుకొనుటలేదు ... బ్రిటిషువారి గ్యారంటీ ఏమనగా గ్రీసు స్వాతంత్ర్యమునకు స్పష్టముగా భంగముకలుగునట్లున్నచో, గ్రీసుప్రభుత్వము ఆత్మరక్షణచర్యను ప్రతిఘటించదలచుకొనో తమశక్తికొలది బ్రిటిషుప్రభుత్వమువారు సహాయముచేయుగలరు. ఈసంగతిని బ్రిటిషుప్రధాని ౧౯౩౯ ఏప్రిలు ౧౩వతేది బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభలో తెలిపియుండిరి. గ్రీసువారుగ్యారంటీని వదులుకొనదలచినట్లులేదు. గ్రీసువారుతమ కోర్ఫు, కాన్డియా ద్వీపలను బ్రిటిషువారికి అప్పగించినారని ఒకవదంతిగాఉన్నది. ఇదినిజమైనచో ఇటలీ సరిగాజవాబు చెప్పగలదని ఇటలీఅధికారులన్నుచున్నారు.

అగస్టు ౨౨వతేది రాత్రి గ్రీసు మంత్రివర్గసమావేశముజరిగినది సంఘర్షణవిషయమయ్యే ఆలోచించియుండవచ్చును. గ్రీసుదేశరక్షణమువ్యాధికారులు గ్రీసురాజులోను, ప్రధానితోను అగస్టు ౨౩వతేది సంభాషించిరి. అగస్టు ౨౨వతేదినాడు గ్రీసుప్రధాననగరమగు ఏథెన్సులోనుండు బ్రిటిషురాయబారి గ్రీసుప్రధానితో సంభాషించెను.

ఇటలీ ఈ సందర్భములో అల్బేనియాను గ్రీసుపైకి ఉసికొల్పయత్నించుచున్నది. రోము నగరపు రేడియోలో అల్బేనియా నాయకొని యుండు గ్రీసుదేశపు రాష్ట్రంలో అల్పసంఖ్యాకులగు అల్బేనియులను చాలబాధించుచున్నట్లు ప్రచారముచేయబడుచున్నది ఇపుడు గ్రీసుప్రభుత్వపు ఏజంటులు మరియొకరి అల్బేనియుని చంపించినారని రోం రేడియో అగస్టు ౨౨వతేదినాడు ప్రకటించినది గ్రీసువారి పత్రికలలో అట్లుఅల్బేనియులగు అల్పసంఖ్యాకులు బాధించబడుచుండలేదని ప్రకటించినారు

అగస్టు ౨౭వతేదినాటికే అల్బేనియాలోని ఇటలీ సేనలు గ్రీసుసరిహద్దువద్దకు పంపబడినట్లు ఒక ... వచ్చినది. ఇటలీయుద్ధనౌకలు గ్రీసువారి క్రీటుద్వీప సమీపంలో తిరుగుచున్నవట.

జర్మనీవాడు ఇటలీని సంఘర్షణను పెద్దదిచేయకుండా దున్నుతున్నదని ఒకవదంతి బాల్కనులలో సంఘర్షణ జరిగినచో డార్డెనల్సు జలసంధిగుండా తమఓడలను పోనీయవలసినదని టర్కీని రష్యావారుకోరినట్లు ఒకవదంతిలేవగా రష్యావారు అదిఅబద్ధమని ప్రకటించినారు.

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn. Editor- S Prathapa Reddy B.A., L.L.B.